సూర్య
తెలుగు దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
శుక్రవారం | 20 | సెప్టెంబర్ | 2024 | పేజీలు : 12








- విద్య వైద్యానికి అత్యంత ప్రాధాన్యం
- రాష్ట్ర వ్యాప్తంగా 4 వేల వైద్య ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్ల ఖాళీలు భర్తీ చేశాం
- 30 కోట్లతో వరంగల్‌లో క్యాన్సర్ ట్రామా సెంటర్ ఏర్పాటు
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ
- వ్యవసాయానికి బడ్జెట్లో 72 వేల కోట్లు కేటాయించాం
- రెవెన్యూ ,హౌసింగ్, పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

# హెల్త్ హబ్‌గా వరంగల్

183 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రి , వైద్య కళాశాలను ప్రారంభించిన మంత్రులు

నర్సంపేట , సెప్టెంబర్ 19 ,మేజర్ న్యూస్ (సూర్య): ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నామని,ముఖ్యంగా విద్య వైద్యం కు మొదటి ప్రాధాన్యత ను ఇస్తూ ఆరు గ్యారంటీలు పక్కగా అమలు చేస్తున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ లు అన్నారు. గురువారం పట్టణ శివారులో 183 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన మిగతా 2లో..







## రైలు ఢీకొని గొర్రెల కాపరికి తీవ్ర గాయాలు

గొర్రెలు మృతి

4లో

నాలాలు, చెరువులు, ప్రభుత్వ భూముల ఆక్రమణలపై

## సర్వే చేయండి

హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య

2లో





8లో

## విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను మరింతగా పెంచాలి

మధ్యాహ్నం భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

ధరణి, ప్రజాపాలన పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలి

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

# హెల్త్ హబ్‌గా వరంగల్

మొదటి పేజీ తరువాయి..

ప్రభుత్వ వైద్య శాల, వైద్య కళాశాలలను మంత్రులు ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మంత్రి దామోదర రాజ నర్సింహ మాట్లాడుతూఏ ప్రభుత్వానికైనా మొదటి ప్రాధాన్యంగా విద్య, వైద్యం అని, అవి అమలుపరిచే దిశగా మా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. నర్సంపేట వైద్య కళాశాల ఆసుపత్రిని 183 కోట్ల నిర్మాణ వ్యయంతో ప్రారంభించుకుంటున్నాం. గత ప్రభుత్వం కేవలం ఎన్నికల హామీగా మాత్రమే ఇచ్చిన ఈ వైద్య కళాశాల, ఆసుపత్రిని నేడు మా కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేసి, ఆచరణలో నిజం చేసి చూపిందన్నారు. మెడికల్ కళాశాల 50 సీట్లతో సంపూర్ణంగా వైద్య సేవలకు ఈ ప్రాంతవాసులు వినియోగించుకునేలాగా అందుబాటులోకి తీసుకొచ్చామని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు జిల్లావాసులు అత్యవసర సమయంలో హైదరాబాద్ వెళ్లే అవసరం లేకుండా అత్యాధునిక అంబులెన్సులు, ట్రామా సెంటర్, కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ సెంటర్, ఐ వి ఎఫ్ సెంటర్, పీడియాట్రిక్ సెంటర్, క్యాన్సర్ సెంటర్ లాంటి సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలన్నీ రానున్న రోజుల్లో వరంగల్ కు తీసుకువచ్చి వరంగల్ ను హెల్త్ హబ్ గా మారుస్తామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా నాలుగువేల వైద్య ప్రొఫెసర్లు,అసిస్టెంట్ మరియు అసోసియేట్ ప్రొఫెసర్ల ఖాళీలు భర్తీ చేశామని వెల్లడించారు.త్వరలో వరంగల్ లో రూ 30 కొట్లతో కాన్సర్ ట్రామ సెంటర్ ఏర్పాటు చేస్తామని అన్నారు. అలాగే 7వేల మంది కి నర్సింగ్ పోస్టులు ఇచ్చి, త్వరలో ఇంకో 2500 మందికి పోస్టింగ్ ఇచ్చే దిశగా నోటిఫికేషన్ విడుదల చేశామన్నారు. సామాన్య ప్రజలకు 20 నుంచి 45 నిమిషాల్లో వైద్య చికిత్స అందే విధంగా ప్రాథమిక, ఏరియా, డిస్టిక్ హాస్పిటల్ ను నిర్మించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సామాన్య ప్రజలకు వైద్యం అందుబాటులోకి వచ్చే విధంగా 108, 104,102 ఆరోగ్యశ్రీ ట్రస్టు లాంటి కాంగ్రెస్ ప్రభుత్వమే ఏర్పాటు చేసిందని చెప్పారు. అలాగే 2004 నుండి ఇప్పటివరకు ట్రీట్మెంట్ ప్రొసీజర్ చార్జెస్ గత ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా పెంచలేదు. కానీ మా ప్రభుత్వం ఏర్పాటు కాగానే 40 శాతం పెంచిందని దానికోసం 4,000 కోట్ల రూపాయలు అదనంగా ఖర్చు చేశామన్నారు. యాక్సిడెంట్లు జరిగిన గోల్డెన్ అవర్ లో వైద్యం అందించే విధంగా తెలంగాణ వ్యాప్తంగా ట్రామా సెంటర్లను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు త్వరలో కొత్తగా 2000 కోట్లతో 31 రాల్లో ఉస్మానియా ఆసుపత్రిని కొత్తగా నిర్మించబోతున్నామని తెలిపారు.

### ఇచ్చిన హామీలు, ఇవ్వని హామీలను కూడా నేరవేరుస్తున్నాం: మంత్రి పొంగులేటి

రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి,జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంవిద్య, వైద్యా రంగాలకు పెద్ద పీట వేస్తున్నదని అన్నారు.160 పడకల జిల్లా ఆసుపత్రిని, ఆసుపత్రి ప్రారంభించడం జరిగిందని, మెడికల్



కళాశాలలో మొదటి బ్యాచ్ లో 50 మంది అడ్మిషన్లు అయినాయని,త్వరలో వైద్య తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు. కళాశాలకు కావలసిన అన్ని ఫ్యాకల్టీ లను రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తుందన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేతల ప్రభుత్వం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా చేస్తున్నదని అన్నారు.రాజీవ్ ఆరోగ్య శ్రీ కార్యక్రమంలో నిరుపేదలకు 10 లక్షలు వైద్య ఖర్చుల కోసం ఉచితంగా ఇందిరమ్మ ప్రభుత్వం అందిస్తున్నదని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు వేసి సుమారు 657 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. విద్య పట్ల ఈ ప్రభుత్వం చిత్తశుద్ధి ఎలా ఉందో ఈ విద్య సంవత్సం నుండి మీరు గమనిస్తున్నారని అన్నారు.199 నియోజక వర్గాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మించాలని ఒక్కొక్క ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ 100 నుండి రూ.110 కోట్లు తో 25 ఎకరాలలో అన్ని కులాలకు,అన్ని వర్గాల సంబంధించిన వారిని హాస్టల్స్,స్కూల్స్ లతో ఇంటిక్రెటీటెడ్ స్కూళ్లలో ఉండే విధంగా అతి కొద్ది రోజుల్లోనే రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.గత ప్రభుత్వం ఎంతో గొప్పగా ప్రచారం చేసుకున్న మిషన్ భగీరథలో భారీ అవినీతి, అక్రమాలు జరిగాయని, 46 వేల కోట్ల రూపాయల ఈ ప్రాజెక్టులో 15 వేల నుండి 20 వేల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మిషన్ భగీరథపై సర్వే నిర్వహించగా 53 శాతం ఇండ్లకు మంచినీరు అందడం లేదని భయంకరమైన విషయాలు వెలుగు చూసాయని వెల్లడించారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ హెల్త్ కార్డులు, రేషన్ కార్డులు వేరు వేరుగా అందించబోతున్నామని ప్రకటించారు. మరి కొద్ది రోజుల్లో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు వేయబోతున్నామని ప్రకటించారు. ఈ ప్రభుత్వం విద్యా వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని వెల్లడించారు.

### మహిళలకు ఆర్థిక భరోసా ను ఇస్తున్నాం : మంత్రి సురేఖ

అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ నిరుపేదలకు వైద్యం అందించే దిశగా ఒక మారుమూల ప్రాంతంలో మెడికల్ కాలేజీని ప్రభుత్వం తరపున ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందని అన్నారు.గతంలో వైద్యాన్ని పట్టించుకునేవారు కాదు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉన్నప్పుడు 104,108 సర్వీసు లు తెచ్చి ఎంతో మంది నిరుపేద కుటుంబాలలో వెలుగులు నింపి అదే స్ఫూర్తితో రేవంత్ రెడ్డి వైద్య, విద్య,అభివృద్ధి,సంక్షేమం పైన దృష్టి పెట్టారన్నారు. మహిళలు సాధికారత తో స్త్రీ శక్తి మహిళా క్యాంటీన్ ప్రారంభించుకోవడం జరుగుతుందని అన్నారు. మహిళల ను ఆర్థిక సాధికారత తో ముందుకు తీసుకు వెళుతున్న ఘనత మన



ముఖ్యమంత్రిదేనని అన్నారు. వరంగల్ ఎంజీఎం లో ఖమ్మం నుండి కుండా వైద్య సదుపాయాల కోసం వరంగల్ కి వస్తున్నారని, గత ప్రభుత్వం ఎంజీఎం ను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని అన్నారు. నర్సంపేటలో ఏర్పాటు చేసిన ఆసుపత్రిని చూసినట్లయితే ప్రకృతి పరవశించేలా ఒక మంచి వాతావరణం లో హాస్పిటల్ నిర్మించడం వలన రోగులకు ఎంతో మనశ్శాంతిగా ఉంటుందని, రోగాన్ని కూడా నిర్మూలించుకోగలిగిన శక్తి సామర్థ్యాలు ఒక రోగికి వాతావరణం కల్పిస్తుందని అన్నారు.మహిళలకి ఉచిత బస్సును గ్రామీణ ప్రాంతాల ప్రజలు వారి వృత్తి రీత్యా అనారోగ్య రీత్యా అవసరాల నిమిత్తం ఈ ఫ్రీ బస్సును వినియోగిస్తున్నారని సురేఖ తెలిపారు.

### నర్సంపేట ను అభివృద్ధిలో ముందుంచుతాం : దొంతి

దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ నర్సంపేట ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని దానికి ఈ ప్రభుత్వం సహాయ సహకారాలు అందజేస్తున్నారని,ఇంకా పలు అభివృద్ధి కార్యక్రమాలకు మీ వంతు సహాయం చేయాలని మంత్రులను ఈ సందర్భంగా దొంతి కోరారు.ఈ సందర్భంగాకళాశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళ క్యాంటీన్ ను మంత్రులు ప్రారంభించి, తయారుచేసిన వివిధ రకాల చిరుతిండ్ల రుచులు చూశారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో మంత్రులు మొక్కలు నాటారు.సమావేశంలో రూ 2 కోట్ల విలువైన బ్యాంకు లింకేజి చెక్కును మంత్రులు 15 స్వయం సహాయక సంఘాలకు అందజేశారు.

### బంజారా భవన్ కు శంకు స్థాపన చేసిన మంత్రులు

మండలంలోని రాజుపేట లో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎస్డిఎఫ్ నిధుల కింద రెండు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించే బంజారా భవన్ నిర్మాణ పనులకు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర నరసింహ, కొండ సురేఖ, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ లు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ రాంచంద్రు నాయక్, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు డాక్టర్ మురళి నాయక్, కె ఆర్ నాగరాజు,కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామి రెడ్డి, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, డిఎంఈ వాణి,ప్రిన్సిపాల్ మోహన్ దాస్,మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజనీ, కౌన్సిలర్లు, పెండెం రామానంద్,పలాయి శ్రీనివాస్, తక్కెళ్ళపెల్లి రవీందర్ రావు,నియోజకవర్గం లోని ప్రజాప్రతినిధులు, అధికారులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# నాలాలు, చెరువులు, ప్రభుత్వ భూముల ఆక్రమణలపై సర్వే చేయండి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య

హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్: గ్రేటర్ వరంగల్ పరిధిలో నాలాలు, చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూముల ఆక్రమణలను గుర్తించి తదుపరి చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈనెల 17వ తేదీన హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి పనుల సమీక్షా సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి నాలాలు, చెరువులు, ప్రభుత్వ భూముల ఆక్రమణల అంశాన్ని తీసుకవెళ్లారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలు, సూచనల మేరకు గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, రెవెన్యూ, మున్సిపల్, సాగునీటి



పారుదల, కుడా, టౌన్ ప్లానింగ్, ఆర్ అండ్ బి, తదితర శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాలాలు, చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూముల ఆక్రమణల వివరాలను ఆయా శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. అనంతరం కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ నగరంలో నాలాల అభివృద్ధి, విస్తరణకు ప్రణాళికల రూపకల్పన చేయడానికి సర్వే నిర్వహించాలన్నారు. చెరువులు, కుంటలకు సంబంధించి ఎఫ్ టి ఎల్ పరిధిని సర్వే చేయించాలని, చెరువులు, కుంటల ఆక్రమణలు ఏ మేరకు జరిగిందనే వివరాల నివేదికను అధికారులు అందజేయాలన్నారు.

నాలాల ఆక్రమణలను ఎట్టి పరిస్థితిల్లోను ఉపేక్షించవద్దని, ఆక్రమణలపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, తహసీల్దార్లు బావ్ సింగ్, కుడా పి.వో అజిత్ రెడ్డి, ఆర్ అండ్ బీ ఈ ఈ సురేష్ బాబు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## షూటింగ్ బాల్ ఆటకు సెలెక్ట్ అయిన మొట్లపల్లి విద్యార్థులు



మొగుళ్ల పల్లి సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య ): కరీంనగర్ లో అంతర జిల్లాల షూటింగ్ బాల్ క్రీడా కు మండలంలోని మొట్ల పల్లి గ్రామ జిల్లా పరిషత్ హై స్కూల్ కు చెందిన ముగ్గురు విద్యార్థులు, రాకేష్, అనిరుద్, దివాకరు సెలెక్ట్ అవడంతో వారిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగాల కుమారస్వామి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆదేశాను ప్రకారం యునైటెడ్ షూటింగ్ బాల్ అసోసియేషన్ కరీంనగర్ అధ్వర్యంలో ఈనెల 18వ తేదీన కరీంనగర్లో అంతర జిల్లాల సబ్ జూనియర్ బాలుర క్రీడా విభాగంలో అంతర జిల్లాల షూటింగ్ బాల్ సెలక్షన్స్ లో మా పాఠశాల విద్యార్థులు పాల్గొనడం అభినందనీయమన్నారు. విద్యార్థి స్థాయి నుంచే క్రీడారంగంలో రాణించినట్లయితే మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాలలో అభినందించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ కరుణ, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు నరసింహస్వామి, సంపత్ కుమార్ ,వీరయ్య, ఉమారాణి, కే రవీందర్ ,గ్లోరీ రాణి ,శకుంతల, శోభారాణి, ఎం రవీందర్ ,కవిత, రవి ప్రసాద్ విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈనెల 28న జి.పి ఓటర్ల తుది జాబితా ప్రకటన

**21వ,తేదీ వరకు అభ్యంతరాల స్వీకరణ**

**రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో ఎంపీడీవో ఉదయశ్రీ**



కేసముద్రం,సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్ (సూర్య): ఈనెల 28వ తేదీన గ్రామపంచాయతీ ఓటర్ల తుది జాబితా ప్రకటించబడుతుందని ఎంపీడీవో డి.ఉదయశ్రీ తెలిపారు.గురువారం కేసముద్రం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఉదయశ్రీ మాట్లాడుతూ... గ్రామపంచాయతీ ఓటర్ల జాబితాపై ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా సెప్టెంబర్ 21వ తేదీ లోపు ఆయా గ్రామపంచాయతీ కార్యదర్శులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తే వాటిని సరి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల ప్రతినిధులు అంబటి మహేందర్ రెడ్డి, అల్లం నాగేశ్వర్ రావు,పొదిల నరసింహారెడ్డి, రామడుగు వెంకటాచారి, చాగంటి కిషన్, మహమ్మద్ నజీర్ అహ్మద్, కమటం శ్రీనివాస్, ఎంపీఓ హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు బ్యాంకులో నగదు జమ చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన**

**మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు**



కేసముద్రం ,సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్ (సూర్య): ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల వరద తీవ్రతతో నష్టపోయిన బాధిత కుటుంబాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం బాధితుల బ్యాంకు ఖాతాలలో నగదు జమ చేస్తుంది. ఇందులో భాగంగా కేసముద్రం మండలంలో వరద ప్రభావంతో నష్టపోయిన బాధితులకు,నష్ట తీవ్రతను బట్టి ఒక్కొక్క బాధిత కుటుంబానికి రూ.3 వేలు,రూ.10 వేల చొప్పున బ్యాంకు ఖాతాలో నగదు జమ చేస్తుండడంతో బాధితులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కాగా ఇచ్చిన మాటకు కట్టుబడి వరద బాధితులకు బ్యాంకులో నగదు జమ చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్,డీసీసీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు ధన్యవాదములు తెలిపారు.

# జూనియర్ కళాశాలలో నూతన వాకింగ్ ట్రాక్ నిర్మాణం

### పనుల కోసం డాక్టర్ ఎమ్మెల్యే మురళి నాయక్ శంకుస్థాపన

మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పట్టణంలోని జూనియర్ కళాశాల, లో గురువారం వాకింగ్ ట్రాక్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే మురళి నాయక్ శంకుస్థాపన చేశారు. మొదటగా గ్రౌండ్ కలియతిరుగుతూ గ్రౌండ్ పరిసరాలను పరిశీలించి గ్రౌండ్లో డ్రైనేజ్ సమస్య ఉండకుండా ఉండేందుకు శాశ్వత పరిష్కారం చూపాలని





గ్రౌండ్లో వాటర్ నిల్వ ఉండకుండా చూడాలని వర్షాలు కురిసిన నీరు ఆగకుండా ఉండాలని మున్సిపల్ అధికారులకు పలు సూచనలు చేశారు.వాకింగ్ ట్రాక్ నూతన నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలతో ఎమ్మెల్యే మురళి నాయక్ కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేకు పుష్ప గుచ్చమిచ్చి శాలువ కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య వార్డ్ కౌన్సిలర్ పోతురాజు, స్థానిక కాంగ్రెస్ పార్టీ వార్డ్ నాయకులు సీనియర్ నాయకులు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆ దారి రహదారి కాదు.... రాళ్ళ దారి...?

### నరకానికి కేరాఫ్‌గా చింతలపల్లి రోడ్డు

మొగుళ్ళపల్లి సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య): నా దారి రహదారి అని సినిమా డైలాగు చూశా. కానీ రహదారి కాదు రాళ్లదారి అని మొగుళ్ళ పల్లి మండలంలో ని పాత ఇస్సిపేట -చింతలపల్లి గ్రామాల మధ్య రోడ్డును చూస్తే తెలుస్తుందని రెండు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సూర్య న్యూస్ తో గ్రామ ప్రజలు మాట్లాడుతూ ఈ రోడ్డు గుంట నడవాలంటే నరకంగా ఉందని, ప్రయాణం చేయాలంటే ప్రమాదంగా మారిందని,





వాహనంలో వెళ్లాలంటే యాక్సిడెంట్లు తప్పేట్లు లేవు అని అన్నారు. ఇస్సిపేట హనుమాన్ టెంపుల్ నుండి చింతలపల్లి హనుమాన్ టెంపుల్ వరకు తారు రోడ్డు మొత్తం కోతకు గురై కంకర రాళ్లు తేలి ప్రమాదకరంగా మారిందన్నారు. ఇదే రోడ్డు పై బస్సు ప్రయాణం చేయాలంటే రెండు కిలోమీటర్లు ఉయ్యాల ఊగినట్లు వెళ్లాల్సింది అని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు గానీ, ప్రజా ప్రతినిధులు గాని పట్టించుకోని మరమ్మత్తులు చేయించి దారి మార్గం సుగమం చేయాలని గ్రామాల ప్రజలు ముక్తకంఠంతో వేడుకుంటున్నారు.

# తాజామాజీ సర్పంచుల ముందస్తు అరెస్ట్

దుగ్గొండి సెప్టెంబర్ 19 (మేజర్ న్యూస్ ): తాజామాజీ సర్పంచులకు పెండింగ్ బిల్లులు చెల్లించకుండా, ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నదని నర్సంపేటకు వస్తున్న రాష్ట్ర మంత్రులను అడ్డుకొని నిరసన తెలుపుతామని తిమ్మంపేట సర్పంచ్ మోడం విద్యాసాగర్ ప్రకటన ఇచ్చారు. అందువల్లముందస్తుగా బుధవారం రాత్రి మాజీ సర్పంచ్ లై న రేవూరి సురేందర్ రెడ్డి, మోడం విద్యాసాగర్, నీలంపైడయ్య, ఓడేటి తిరుపతిరెడ్డి, మొగ్గం మహేందర్ లను దుగ్గొండి పోలీసులు అరెస్టు చేశారు.



## గృహాలకు విద్యుత్ మీటర్లు తప్పనిసరి

### మొగుళ్ళ పల్లి విద్యుత్ శాఖ ఏఈ ప్రమోద్

మొగుళ్ల పల్లి సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య): గృహాలకు విద్యుత్ మీటర్ లేని వాళ్ళు తీసుకోవాలని విద్యుత్ శాఖ మండల ఏఈ ప్రమోద్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ మొగుళ్ళ పల్లి మండలం లోని అన్ని గ్రామాలలో ఎవరికైతే మీటర్లు లేవో వారు విద్యుత్ సిబ్బంది వద్ద 938 రూపాయలు చెల్లించి అప్లై చేసుకోగలరని అన్నారు. గృహ జ్యోతి పథకం ద్వారా లబ్ది పొందాలంటే విద్యుత్ మీటర్ తప్పనిసరి అని తెలిపారు. భవిష్యత్తులో ఏ లోన్ పొందాలన్నా, ఏ స్కీమ్ అందుకోవాలన్న, ఏదైనా విదేశాలకు వెళ్లాలన్న,విద్యుత్ మీటర్ బిల్లు తప్పనిసరిగా అవసరం పడుతుందన్నారు. ఈ ఆఫర్ ఈ నెల వరకే ఉంటుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## రాహుల్ గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం

### 16వ డివిజన్ గ్రామ అధ్యక్షులు జన్ను రాజు



గీసుగొండ సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య) కాంగ్రెస్ పార్టీ అగ్రనేత,లోక్ సభ ప్రతిపక్ష నాయకుడైన రాహుల్ గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమని కాంగ్రెస్ పార్టీ 16వ డివిజన్ ధర్మారం గ్రామ అధ్యక్షులు జన్ను రాజు హెచ్చరించారు.రాహుల్ గాంధీ పై తన్వీందర్ సింగ్ చేసిన వాఖ్యలు ఆక్షేపనీయమని అన్నారు. రాహుల్ గాంధీ బయటకు వస్తే చంపేస్తామని, ఇందిరా గాంధీకి పట్టిన గతే రాహుల్ గాంధీకి పడుతుందని తన్వీందర్ సింగ్ చేసిన వాఖ్యలపై చర్య తీసుకోవాలని జన్ను రాజు డిమాండ్ చేశారు.

## ప్రైవేట్ ఆసుపత్రి ని తనిఖీ చేసిన అధికారులు

### స్కానింగ్ సెంటర్లు ఆసుపత్రులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

### లింగ నిర్ధారణ చేయకూడదు



తొర్రూరు సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్(సూర్య ): తొర్రూరు పట్టణం లోని స్కానింగ్ సెంటర్లు ఆసుపత్రు లు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని మాతా శిశు సంక్షేమ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఆదేశాల మేరకు గురువారం పట్టణంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిం చామన్నారు. అనంతరం అయ న మాట్లాడు తూ ఆసుపత్రికి వచ్చిన వారి వివరాలు, స్కా నింగ్ నిర్వహించిన వారి వివరాలు, పూర్తి ఇంటి పేరు, ఇంటి నెం, చిరునామా, ఖచ్చి తంగా నమోదు చేయాలన్నా రు.అ లాగే ప్రైవేట్ ఆసుపత్రుల వారు అందించే సేవలకు తీసు కునే రుసుమును ధరల పట్టిక రూపం లో అందరికీ కనిపించే విధముగా ఆసుపత్రి ఆవరణ లో ప్రదర్శించాలన్నారు.16 ఫామ్ -ఎఫ్ రికార్డులు సక్రమం గా ఉండాలని,ప్రతి నెల 5 వ తేదీ లోపల జిల్లా వైద్యఆరోగ్య శాఖ కార్యాలయంకు ఖచ్చితం గా పంపించాలని ఆయన పేర్కొన్నారు. ఎట్టి పరిస్థితిలో లింగ నిర్ధారణ చేయకూడదని, ఎంటిపి నియమాలకు వ్యతి రేకంగా అబార్ష న్ లు చేయ కూడదని అలాగే సాధారణ ప్రసవాల రేటు పెంచాలన్నారు. ఆసుపత్రు లలో పిల్లల మరణాలు, మాతృ మరణాలు సంభ వించి నట్లైతే వివరాలను కార్యాలయంలో అందించాల న్నారు. ఆసుపత్రికి వచ్చిన వారికి సాధారణ ప్రసవం గూర్చి ముందు నుండే సలహాలు, కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. ఈ తనిఖీ లో ప్రోగ్రాం అధికారి డాక్ట ర్ సారంగం, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా ఆఫీసర్ ప్రసా ద్, అరుణ్ లు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి సర్పంచుల అక్రమ అరెస్టులు అన్యాయం



ఖానాపూరం సెప్టెంబర్ 19,సూర్య మేజర్ న్యూస్ : ఖానాపూరం మండల సర్పంచ్ ల అక్రమ అరెస్టు చేసిన సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ నుండి సర్పంచులు బుస రమ-అశోక్,గొర్రె కవిత- రవి,భూక్య పద్మ-వెంకన్న, గుగులోతు అశోక్,గుగులోతు సుమన్,హట్యా నాయక్,వెంకన్న నాయక్ మాట్లాడుతూ నర్సంపేటలో జిల్లా ఆసుపత్రి ప్రారంభించడానికి మంత్రులు రాక సందర్భంగా సర్పంచ్ ల పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుకోవడం కోసం శాంతియుత పద్ధతిలో మంత్రులకు మెమోరాండం ఇవ్వడానికి వెళ్ళవలసిన సందర్భంలో ముందస్తుగా అర్ధరాత్రి సర్పంచులను అక్రమంగా అరెస్టు చేయడం జరిగింది.ప్రజాపాలన ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం కనీసం కలిసి శాంతియుతమైన పద్ధతిలో మెమోరాండం ఇవ్వడానికి కూడా సమయం ఇవ్వకుండా అర్ధరాత్రి 12 గంటల నుంచి రెండు గంటల వరకు సర్పంచుల ఇంటిముందు ఆకస్మికంగా సంచరించి అరెస్ట్ చేసి పోలీస్ జీపులలో తీసుకురావడం జరిగింది.గ్రామాల అభివృద్ధి కోసం అప్పులు చేసి మరి అభివృద్ధి పనులను చేస్తే,చేసిన పనికి త్వరగా బిల్లులు చెల్లించాలని సర్పంచుల ఫోరం తరుపున ప్రభుత్వ పెద్దలను కలిసి సమస్యలను విన్నపించాలని చూస్తే.పోలీసు యంత్రాంగం నేరగాళ్ల లెక్క మమ్మల్ని అర్ధరాత్రి పూట మా ఇండ్లల్లోకి వచ్చి అరెస్టు చేయడం ఏంటని ప్రశ్నించారు. గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించిన సర్పంచ్లను అర్ధరాత్రి అరెస్టు చేయడం బాధాకరమైన విషయం మేము గ్రామాలను అభివృద్ధి చేయడం తప్పా ,అభివృద్ధి చేసిన పనులకు బిల్లులు అడగడం తప్పా.దీనికి ప్రభుత్వ పెద్దలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.శాంతియుతమైన పద్ధతిలో బిల్లులు చెల్లించడం కోసం మెమోరాండం ఇవ్వడం కోసం ప్రయత్నం చేయడం తప్పా? పేరుకే ప్రజా పాలన ప్రభుత్వం అని చెప్పుకుంటూ నిరంకుశత్వంతో, అణచివేత ధోరణిని ప్రభుత్వం అవలంబిస్తుందని మండిపడ్డారు.ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి కాకముందే పోలీసులతో అరెస్టు చేయించడం ప్రభుత్వం యొక్క అణిచివేత ధోరణి కనిపిస్తుంది.ఈ విధంగా అణచివేత ధోరణితో ప్రభుత్వం ముందుకెళ్తే భయపడే ప్రసక్తి లేదని,గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు పెట్టిన మా సర్పంచుల బిల్లులు చెల్లించే వరకు పోరాటాన్ని ఉధృతం చేస్తాం.సర్పంచులు గ్రామాలలో అప్పులతో తట్టుకోలేక ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వస్తుంది సర్పంచుల పెండింగ్ బిల్లులు రాక రాష్ట్ర వ్యాప్తంగా 39 మంది సర్పంచులు అప్పుల బాధతో చనిపోవడం జరిగిందని..ఇవన్నీ ప్రభుత్వ హత్యలే అని అన్నారు. ప్రభుత్వం కనికరించకుండా సర్పంచుల పట్ల సర్పంచుల సమస్యల పట్ల స్పందించకపోవడం బాధాకరమైన విషయం.ప్రభుత్వం ఏర్పడిన వెంటనే తక్షణంగా బిల్లులు చెల్లిస్తామని మాటలు చెప్పి అధికారంలో రాంగానే సర్పంచ్లను కనీసం పట్టించుకున్న దాఖలాలు లేవని మండిపడ్డారు.అప్పుల పాలైన సర్పంచ్లను బిల్లులు చెల్లించి ఆదుకోవాల్సిన ప్రభుత్వం అక్రమంగా అర్ధరాత్రులు అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసం ఏది ఏమైనా సర్పంచ్ బిల్లులు చెల్లించే వరకు పోరాటాన్ని ఉధృతం చేస్తామని అన్నారు.అవసరమైతే స్థానిక సంస్థల ఎలక్షన్ లోపు బిల్లులు రాకుంటే చెల్లించకుంటే స్థానిక సంస్థల ఎలక్షన్లను కూడా అడ్డుకుంటామని హెచ్చరించారు.సర్పంచ్లను అరెస్టు చేయడం బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రామసహాయం ఉపేందర్ రెడ్డి ఖండిస్తున్నాం అని ఒక ప్రకటనలో తెలిపారు.



## అభ్యంతరాలు ఉంటే తెలియజేయండి

### ఎంపీడీవో లెక్కల అరుంధతి

దుగ్గొండి సెప్టెంబర్ 19( మేజర్ న్యూస్): గ్రామపంచాయతీలలో పార్టీల వారీగా తయారుచేసిన ఓటర్ల జాబితాలో ఏమైనా అవకతవకలు ఉంటే అభ్యంతరాలు తెలుపగలరని ఎంపీడీవో లెక్కల అరుంధతి అన్నారు. గురువారం మండల పరిషత్ సమావేశ మందిరంలో మండలంలోని మండల స్థాయి వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీల్లో వార్డుల వారీగా తయారుచేసిన డ్రాఫ్ట్ ఫోటో ఎలక్ట్రో రోల్స్ పై అవగాహన కల్పించారు. జాబితాలో మరణించిన వారి పేర్లు, ఒక కుటుంబానికి సంబంధించిన సభ్యుల పేర్లు వేరువేరు వార్డుల్లో ఉన్నాయని, ఓటర్ల పేర్లు రెండు ప్రాంతాల్లో ఉన్నాయని అభ్యంతరాలు తెలియజేస్తూ వాటిని సరి చేయాలని రాజకీయ నాయకులు కోరారు. సవరణ సరి చేస్తామని ఎంపీడీవో రాజకీయ నాయకులకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఎంపీ ఓ మోడమ్ శ్రీధర్, సూపరిండెంట్ రవికుమార్, రాజకీయ నాయకులు ఎర్రల్ల బాబు, సుఖిన రాజేశ్వరరావు, జక్కుల తిరుపతి, బొటికే సంజీవ, కొలిపాక బిక్షపతి, ఏరుకొండ కొమరయ్య, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## రైలు ఢీకొని గొర్రెల కాపరికి తీవ్ర గాయాలు

### గొర్రెలు మృతి



కేసముద్రం,సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్ (సూర్య): రైలు ఢీకొని ఓ గొర్రెల కాపరికి తీవ్ర గాయాలు కాగా గొర్రెలు మృతి చెందిన సంఘటన మండలంలోని తాళ్లపూస పల్లి రైల్వే స్టేషన్ సమీపంలో గురువారం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే... మహబూబాబాద్ మండలంలోని ముడుపుగల్లు గ్రామానికి చెందిన కల్లంచర్ల గంగమల్లు అనే వ్యక్తి గొర్రెలు మేపుతున్నాడు.ఈ క్రమంలో అన్నారం గ్రామ సమీపంలోని రైల్వే బ్రిడ్జి నెంబర్ 570 వద్ద గొర్రెలు రైల్వే ట్రాక్ దాటుతుండగా గుంటూరు నుండి సికింద్రాబాద్ వైపు వెళ్లే గోల్కొండ ఎక్స్ ప్రెస్ గొర్రెలను ఢీ కొట్టగా ఐదు గొర్రెలు మృతి చెందగా మిగతా గొర్రెలు చెల్లా చెదురయ్యాయి.దీంతో భయాందోళన చెందిన గొర్రెల కాపరి గంగమల్లు మిగిలిన గొర్రెలను కాపాడే ప్రయత్నం చేస్తున్న తరుణంలో ఆయనకు సైతం రైలు ఢీకొని రెండు కాళ్లు విరిగిపోవడంతో పాటు తీవ్ర గాయాలయ్యాయి. సమీపంలో ఉన్న ఇతర గొర్రెల కాపరులు విషయాన్ని గమనించి బాధితుని బంధువులకు తెలియజేయగా వారు సంఘటన స్థలానికి చేరుకొని కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.తీవ్ర గాయాలైన గంగమల్లును చికిత్స నిమిత్తం 108 వాహనంలో మహబూబాబాద్ లోని ఏరియా ఆసుపత్రికి తరలించారు.

### రంగాపురం రైల్వే గేట్ మూసివేయడం వల్లే ప్రమాదాలు

### వెంటనే రైల్వే గేట్ నుండి రాకపోకలు కొనసాగించాలి

మండలంలోని రంగాపురం గ్రామం వద్ద ఉన్న రైల్వే గేట్ మూసి వేయడం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.రైల్వే గేట్ తొలగించి రైల్వే అండర్ బ్రిడ్జి ఏర్పాటు చేస్తున్న క్రమంలో రైల్వే గేటు మూసి వేయడం వల్ల గొర్రెలు,పశువుల కాపర్లు తప్పనిసరి పరిస్థితులలో మేత కోసం తమ పశువులను రైల్వే ట్రాక్ దాటించాల్సి వస్తుందని, ఈ క్రమంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నా యని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రంగాపురం వద్ద రైల్వే గేటు ఉన్నా, రైల్వే అండర్ బ్రిడ్జి ప్రారంభించినా ప్రజలు, వాహనదారులు,పశువుల రాకపోకలు వాటి గుండా జరిగేవని, రైల్వే గేట్ మూసి వేయడం వల్లనే ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతున్నాయని ప్రజలు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రంగాపురం రైల్వే గేట్ ను పునః ప్రారంభించాలని లేదా రైల్వే అండర్ బ్రిడ్జి పనులు వెంటనే పూర్తిచేసి రాకపోకలు కొనసాగే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# జిల్లాకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలి

## కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 19 (మేజర్ న్యూస్): జిల్లాలోని విద్యార్థిని విద్యార్థులు రాణించి జనగామ జిల్లాకు మంచి పేరు తీసుకురావాల ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ కోరారు.జాతీయ అచీవ్ మెంట్ సర్వే(ఎం ఏ ఎస్)నవంబర్ 19 న ఉన్నందున ఈ రెండు నెలల సమయంలో విద్యార్థులందరూ మంచి ప్రతిభ కనబరిచేలా ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందించుకొని అమలు చేయాలి ఉపాధ్యాయులకు సూచించిన కలెక్టర్. విద్యార్థుల శిక్షణ కోసం నిర్వహిస్తున్న ఎన్ ఏ ఎస్ మోక్ టెస్టుల్లో విద్యార్థుల హాజరుశాతం పెంచాలని,వారికి ప్రశ్నల తీరుపై పూర్తి అవగాహన వచ్చే విధంగా చర్యలు తీసు కోవాలనీ కోరారు.విద్యార్థుల హాజరు పెంచడానికి ఉపాద్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి వారి తల్లిదండ్రులతో మాట్లాడాలన్నారు. ఎన్ ఏ ఎస్ సర్వే లో మన జిల్లా మంచి స్థానంలో నిలబెట్టడానికి విద్యార్థుల్లో తరగతివారిసామర్థ్యాలు, అభ్యసన ఫలితాలు సాధించేలా ప్రధానోపాధ్యా యులు ఉపాధ్యాయులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సూచించారు.గురువారం ఎన్ ఏ ఎస్ లో ఉత్తమ ఫలితాలు సాధనలో భాగంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో నేషనల్ అచీవ్మెంట్ సర్వే-2024 అవగాహన కార్యక్రమం పై సంబంధిత ప్రభుత్వ , ప్రైవేటు విద్యా సంస్థల ప్రధాన ఉపాధ్యాయులకు నోడల్ అధికారులకు గూగుల్ మీట్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆంగ్ల భాష పై పట్టు సాధిం చేందుకు 3,6,9 తరగతుల విద్యార్థులపై దృష్టి పెట్టి ప్రశ్నాపత్రాలను రూపొందించుకోవాలన్నారు. మోక్ టెస్ట్ లకు సంబంధించి పరిష్కరించిన జవాబు పత్రాలను అందజేయడం జరుగుతుందని వాటిని అనుసరించి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరించాలన్నారు. నాస్ పరీక్షలలో వచ్చే ప్రశ్నల తీరును ప్రతి ఉపాధ్యాయుడు అవగాహన చేసుకోవాలని, దానికి అనుగుణంగా విద్యార్థులకు ప్రశ్నలపై పూర్తి పట్టు సాధించే విధంగా తీర్చిదిద్దాలన్నారు. ఎన్ ఏ ఎస్ పరీక్షలో వచ్చే అన్ని రకాల ప్రశ్నలపై విద్యార్థులను ప్రతిరోజు ప్రాక్టీస్ చేయించాలని, క్వశ్చన్ బ్యాంక్ రూపొందించి అన్ని తరగతులను అందించడం జరిగిందని దాని ఆధారంగా పిల్లలను ప్రతిరోజు ప్రతి ఉపాధ్యాయుడు అభ్యాసనం చేయించాలన్నారు.క్వశ్చన్ బ్యాంక్ లోని అన్ని సబ్జెక్టుల ప్రశ్నలు ఒకే చోట ప్రతి ఉపాధ్యాయుడికి అందుబాటులో ఉంచడానికి గూగుల్ డ్రైవ్ లింక్ ని క్రియేట్ చేయడం జరిగిందని, దానిని ఉపాధ్యాయులు అందరూ ఉపయోగించుకోవాలన్నారు. జాతీయ అచీవ్ మెంట్ సర్వే(ఎన్ ఏ ఎస్)నవంబర్ 19 న ఉన్నందున ఈ రెండు నెలల సమయంలో విద్యార్థులందరూ మంచి ప్రతిభ కనబరిచేలా ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందించుకొని అమలు చేయాలనీ ఉపాధ్యాయు లకు కలెక్టర్ సూచించారుఉపాధ్యాయుల ప్రోత్సాహంతో విద్యార్థుల హాజరు పెరగాలని తద్వారా విద్యార్థులను ఎన్ ఏ ఎస్ పై సన్నద్ధం చేయడానికి దోహదపడుతుందని, అందుకు తగిన విధంగా చర్యలు తీసుకోవాలని, మండల నోడల్ అధికారులకు స్కూలు కాంప్లెక్స్ హెడ్మాస్టర్స్ కు సూచించారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో యువ టూరిజం క్లబ్ (వైటిసి) ల స్థాపన జరగాలని, వాటిని టూరిజం వెబ్సైట్లో రిజిస్ట్ చేసుకోవాలని సూచించారు. ఈనెల 21న జరిగే పేరెంట్, టీచర్స్ మీటింగ్ లో పర్యావరణ పరిరక్షణ,సరైన పారిశ్యుద్ధ నిర్వహణ, అలాగే స్వచ్ఛత కార్యక్రమాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాలలకు సంబంధించి పనులు పూర్తయిన వాటికి నిధులు మంజూరిపై ప్రధానోపాధ్యాయులు సంబంధిత ఇంజనీర్లకు సమాచారంఅందించాలన్నారుఇంటింటా చదువుల పంట యాప్ పై విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన పరిచి ఎన్ ఏ ఎస్ లో మంచి ఫలితాలు కోసం కృషి చేయాలన్నారు.ఈ గూగుల్ మీట్ లో విద్యాశాఖ అధికారి రాము,గుణాత్మక విద్య సమన్వయ అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రిని కలిసిన శ్రీ రామ్ ఫైనాన్స్ సంస్థ

## తెలంగాణ ప్రతినిధి చదువు మహిపాల్ రెడ్డి



మొగుళ్లపల్లి సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య) : భారీ వర్షాల తో వచ్చిన వరదలలో నష్టపోయిన వరద బాధి తులకు ఆదుకునేందుకు తమ వంతు సహా యం గా శ్రీ రామ్ ఫైనాన్స్ సంస్థ కోటి రూపాయల విరాళాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేశారు. ఆప ద సమయంలో మేము అండగా ఉన్నామంటూ బాధితులకు ధైర్యాన్ని ఇచ్చేలా శ్రీ రామ్ ఫైనాన్స్ సంస్థ తరపున కోటి రూపాయల చెక్కును తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి అందించిన శ్రీరామ్ ఫైనాన్స్ సంస్థ ప్రతినిధులు అందించారు. ముఖ్యమంత్రిని శ్రీ రామ్ ఫైనాన్స్ సంస్థ ప్రతినిధులతోపాటు మొగుళ్లపల్లి మండలం ములకలపల్లి గ్రామానికి చెందిన మొగుళ్ల పల్లి మాజి సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు, గ్రామ సర్పంచ్ చదువు అన్నా రెడ్డి చిన్న కుమారుడు శ్రీరామ్ ఫైనాన్స్ సంస్థ తెలంగాణ ప్రతినిధి చదువు మహిపాల్ రెడ్డి పాల్గొనడం తో సర్పంచు ల ఫోరమ్ మాజీ ఉపాధ్యక్షుడు కొరికి శాల గ్రామ మాజీ సర్పంచ్ అభినందనలు తెలిపారు.

# గ్రామీణ ప్రాంతాల ప్రజల శ్రేయస్సు కోసమే వైద్య శిబిరాలు

## భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

## కర్కపల్లిలో ఉచిత మెగావైద్య శిబిరం

గణపురం, సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ సూర్య: గ్రామీణ ప్రాంతాల శ్రేయస్సు కోసమే వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని కర్కపల్లి గ్రామంలో గురువారం ప్రతిమ రిలీఫ్ హాస్పిటల్, అమృత వర్షిణి ఫౌండేషన్ - భూపాలపల్లి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ






వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు₹ పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామంలో ఉన్న ప్రజల ఆరోగ్యం కోసం ఉచిత హెల్త్ క్యాంప్ లు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. పేదలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. సామాజికవేత్తలు, స్వచ్ఛంద సంస్థల నిర్వహకులు ముందుకొచ్చి పేదలకు మరిన్ని సేవా కార్యక్రమాలు అందించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి పొట్ల నాగేష్ గ్రామ కమిటీ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

### కాంగ్రెస్ యూత్ నాయకుడు యార అజయ్ రెడ్డి



మొగుళ్లపల్లి సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య ): కాంగ్రెస్ పార్టీ ప్రధాని అభ్యర్థి లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు ఎంపీ రాహుల్ గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని కాంగ్రెస్ యూత్ నాయకుడు యార అజయ్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ మహారాష్ట్ర షిండే గ్రూప్ శివసేన ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ చేసిన అనుచిత వ్యాఖ్యలు ( రాహుల్ గాంధీ గారి నాలుక కట్ చేసి తీసుకువస్తే 11 లక్షల రూపాయలు రివార్డ్ ఇస్తా) అంటూ చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలి అని అన్నారు. ఈ దేశం లో రిజర్వేషన్లు లేకుండా చెయ్యాలి అని చూస్తున్న బిజెపి , వాటి కూటమి పార్టీలు ఇప్పుడు కావాలని రాహుల్ గాంధీ అమెరికా పర్యటనలో చేసిన వాఖ్య లను, బీజేపీ ప్రజలకు తప్పుదోవ పట్టిస్తుందని అన్నారు. రాహుల్ గాంధీ భారతదేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 50% కన్నా రిజర్వేషన్ లు ఎక్కువ ఇస్తామని చెప్పారు. తను చేసిన వాఖ్య లను ఇతర పార్టీ వాళ్ళు కావాలని తప్పుగా వక్రీకరించి చూపిస్తున్నారు అని తెలిపారు.ఇలాంటి వ్యాఖ్యలు చేసిన సంజయ్ గైక్వాడ్ ను తక్షణమే శిక్షించాలి అని డిమాండ్ చేశారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేత



గీసుగొండ సెప్టెంబర్19 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రానికి చెందిన ఆంధ్రజ్యోతి దినపత్రిక మాజీ న్యూస్ రిపోర్టర్ మేకల దాసు, గొర్ల కాపరిగా జీవనం సాగిస్తున్న చాపర్తి సాంబయ్య అనే వ్యక్తులు బుధవారం అనారోగ్యంతో మరణించారు.కాగా వారి అంత్యక్రియల సహాయార్థమై గీసుగొండ గ్రామానికి చెందిన రిటైర్డ్ స్టేట్ బ్యాంక్ మేనేజర్ పెగళ్లపాటి లక్ష్మీనారాయణ మానవత్వంతో స్పందించి మృతుల కుటుంబాలకు చెరొక రూ5000/- ల చొప్పున అందచేశారు.

## ఓటర్ల జాబితా పై అభ్యంతరాలు ఉంటే తెలపాలి

### అన్ని రాజకీయాపార్టీలతో సమావేశంలో

### మండల అభివృద్ధి అధికారి వివేక్ రామ్



దంతాలపల్లి సెప్టెంబర్ 19 (సూర్యమేజర్ న్యూస్) : గ్రామపంచాయతీ ఓటర్ జాబితాలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 21వ తేదీ లోపు తెలుపాలని దంతాలపల్లి మండల అభివృద్ధి అధికారి వివేక్ రామ్ అన్నారు,రాష్ట్ర ఎన్నికల సంఘం నియమావళి మేరకు గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.కుటుంబ సభ్యులందరూ ఒకే వార్డులో ఉండేలా ఓటర్ జాబితా రూపొందించామని ఎంపీడీవో తెలిపారు. ఓటర్ జాబితాలో పేరు లేనివారు గ్రామంలోని బూత్ లెవెల్ ఆఫీసర్ కు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఓటర్ జాబితాను గ్రామపంచాయతీ లో జిరాక్స్ రుసుము చెల్లించి తీసుకోవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో మండల పంచాయతీ అధికారి అఫ్జర్ పాషా,రాజకీయ పార్టీల నాయకులు బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ధర్మారావు వేణు,బిజెపి నాయకులు,సీపీఐ(ఎమ్ ఎల్)న్యూ డెమోక్రసీ నాయకులు ఉడదుగుల లింగన్న,సిపి ఐ ఎమ్ నాయకులు బండి శ్రీనివాస్,సిపిఐ నాయకులువీర భద్రయ్య పాల్గొన్నారు.



ఈనెల 21 లోపు ఓటర్ల జాబితా పై

# అభ్యంతరాలు ఉంటే తెలపాలి

### మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్

పరకాల రూరల్ సెప్టెంబర్ 19 (మేజర్ న్యూస్) : గ్రామపంచాయతీ ఓటర్ జాబితాలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 21వ తేదీ లోపు తెలుపాలని నడికూడ ఎంపీడీవో శ్రీనివాస్ కోరారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నియమావళి మేరకు గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.కుటుంబ సభ్యులందరూ ఒకే వార్డులో ఉండేలా ఓటర్ జాబితా రూపొందించామని ఎంపీడీవో తెలిపారు. ఓటర్ జాబితాలో పేరు లేనివారు గ్రామంలోని బూత్ లెవెల్ ఆఫీసర్ కు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఓటర్ జాబితాను గ్రామ పంచాయతీ లో జిరాక్స్ రుసుము చెల్లించి తీసుకోవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో మండల పంచాయతీ అధికారి చేతన్ కుమార్ రెడ్డి, రాజకీయ పార్టీల నాయకులు బిజెపి నుంచి జి రాజిరెడ్డి, కోటేశ్వర్, దివాకర్ కాంగ్రెస్ నుండి మల్ హల్ రావు గడాల రమేష్ రావుల సురేష్ వెంకటేష్, బి ఆర్ఎస్ నుంచి దురిశెట్టి చంద్రమౌళి, ధర్మ సమాజ్ పార్టీ నుంచి ప్రవీణ్ పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో అన్న ప్రాసన కార్యక్రమం



స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్19,మేజర్ న్యూస్(సూర్య): పోషణమాసంలో భాగంగాజనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం శివునిపల్లి గ్రామంలో ని 5 వ అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్ సరోజ ఆధ్వర్యంలో గురువారం అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు.తల్లి పాలే శ్రేష్టమని బిడ్డకు పుట్టినప్పటి నుంచి 6 నెలల వరకు తల్లి పాలు మాత్రమే పట్టించాలని టీచర్ సరోజ ఈసందర్భంగా తెలిపారు.7 వనెలలో బిడ్డకు అనుబంధ ఆహారం అందించాలని తెలిపారు.బిడ్డకు పోషకాలు అందుతున్నాయ లేవా అనే విషయాన్ని తల్లులు గమనించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎం సుమలత,ఆశా కార్యకర్త సరోజ,తల్లులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నరేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలకు హాజరైన ఎంపీ డా.కడియం కావ్య



స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్19,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ క్రేంద్రంలోని ఈఆర్ ఎల్ గార్డెన్ లో సీనియర్ నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి 70 వ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ఎంపీ డాకడియం కావ్య నజీర్ దంపతులు హాజరై నరేందర్ రెడ్డికి పుష్పగుచ్చం అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదెవెం కన్న,మండలాధ్యక్షుడు జులుకుంట్ల శిరీష్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ గన్ను నర్సింహులు,పురుమాని రజాక్ యాదవ్,రైతుకోఆర్డినేటర్ రాపోలు మధుసూదన్ రెడ్డి, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో ఆవు మృతి



దుగ్గొండి సెప్టెంబర్ 19 (మేజర్ న్యూస్ ): మండలంలోని తిమ్మంపేట గ్రామంలో గురువారం విద్యుత్ షాక్ తో ఆవు మృతి చెందింది. గ్రామానికి చెందిన భారపాక సాంబయ్య ఆవు మేతమేసుకుంటూ ట్రాన్స్ ఫార్మ ర్ చెంతకు చేరుకుంది. ఆవు మెడకు ఉన్న పగ్గం న్యూట్రల్ వైర్ కు చుట్టుకుంది. అది ముందుకు వెళ్లే క్రమంలో ఆ వైరు, విద్యుత్ వైరుకు తాకడంతో షాక్ కు గురై అక్కడికక్కడే మరణించింది. రైతుకు నష్టపరిహారం చెల్లించాలని పలువురు కోరారు.

## అంగన్ వాడి కేంద్రంలో గ్రోత్ మేళా



చిట్యాల, సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్: మండలంలోని పాసిగడ్డ తండ అంగన్ వాడీ కేంద్రంలో గురువారం గ్రోత్ మేళాను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్ ఏడిఏ వెంకన్న, వైద్యురాలు డాక్టర్ బావన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టిన నుండి ఐదు సంవత్సరాల పిల్లల బరువు ఎత్తులు చూసి రికార్డ్ చేసి పోషక ఆహారాలు అందించాలన్నారు. పిల్లలలో ఉండాల్సిన బరువు, ఎత్తు లేకపోవడం వల్ల కలిగే అనర్థాల పై అవగాహన కలిగి ఉండాలన్నారు. పోషణ మాస ఉత్సవాలలో భాగంగా ఇద్దరు గర్భవతులకు శ్రీమంతాలు, నలుగురు పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ జయప్రద, హెల్త్ సూపర్ వైజర్ సుగుణ కుమారి, అంగన్ వాడీ టీచర్ భారతి, ఆయా రజిత, ఏఎన్ఎం స్వరూప, ఆశ వర్కర్, తల్లులు పాల్గొన్నారు.

## తెలుగు భాషోపాధ్యాయురాలు తేజస్వినికి సన్మానం



నెక్కొండ సెప్టెంబర్ 19: జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న తెలుగు భాషోపాధ్యాయురాలు అనుముల తేజస్వినికి నెక్కొండలో గురువారం ఉపాధ్యాయులు ఘనంగా సన్మానం చేశారు. నెక్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం రంగారావు అధ్యక్షతన జరిగిన ప్రాథమికోన్నత స్థాయి తెలుగు స్కూల్ కాంప్లెక్స్ ఉపాధ్యాయ సమావేశంలో భాషోపాధ్యాయులు తేజస్వినికి పూలమాల, శాలువా కప్పి సత్కరించారు. నెక్కొండకు చెందిన అనుముల తేజస్విని చెన్నారావుపేట కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో 13 సంవత్సరాలుగా తెలుగు భాష ఉపాధ్యాయురాలుగా సేవలందిస్తుంది. జిల్లా విద్యాశాఖ ఇటీవల ప్రకటించిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులలో తేజస్విని జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికై జిల్లా కలెక్టర్, డీఈవో చేతులమీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మండల నోడల్ అధికారి బి.రవికుమార్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం .రంగారావు లు మాట్లాడుతూ అంకితభావంతో విధులు నిర్వర్తిస్తున్న తేజస్వినికి అవార్డు రావడం భాషోపాధ్యాయులందరికీ దక్కిన గౌరవంగా భావిస్తున్నామన్నారు. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తే సమాజంలోని అన్ని వర్గాల చేత గుర్తింపబడతారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు ప్రమాణాల పెంపునకు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ పి నాగేశ్వరరావు తోపాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలలో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి రూరల్ సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ సూర్య:అంగన్వాడి కేంద్రాలలోనే బాల్యం బలోపేతం కావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడి ఓసి కార్యాలయపు కాన్ఫరెన్స్ హాల్లో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారు లు, టీఎస్ డబ్లుఐడిసి ఇంజినీరింగ్ అధికారులతో అంగన్వాడి కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలోని చిన్నారులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు.సాక్ష్యం అంగన్వాడి పథకం ద్వారా 50 అంగన్వాడీ కేంద్రాలలో మౌలిక సదుపాయాల కోసం నిధులు మంజూరు చేయడం జరిగిందని, అట్టి పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి ప్రత్యేక శ్రద్ధ కేంద్రీకరించినట్లు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల నవీకరణకు నిధులు మంజూరు చేయడం జరిగిందని నవీకరణలో భాగంగా మరుగు దొడ్ల నిర్మాణం, త్రాగునీరు సౌకర్యం, పెయింటింగ్ పనులు, పండ్లు కూరగాయల తోటలు పెంపకం లాంటి మౌలిక సదుపాయాలు కల్పన పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని టీఎస్ డబ్లుఐడిసి అధికారులను ఆదేశించారు. చిన్న పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. ఈ సమావేశంలో సంక్షేమ అధికారి చిన్నయ్య, సీడీపీవో లు అవంతి,రాధిక, టీఎస్ డబ్లుఐడిసి ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొండా దంపతుల ఇంటి తలుపులు ఎల్లవేళలా తెరిచే ఉంటాయి

**సమస్యలు ఉన్న ప్రజలు ఎలాంటి పైరవీలు చేయకుండా**

**నిర్భయంతరంగా తనను సంప్రదించవచ్చు**

**కార్యకర్తలకు నాయకులకు ఏ ఆపద వచ్చిన కంటికి రెప్పలా కాపాడుకుంటా**

**మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు**



వరంగల్ టౌన్, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్: సమస్యలున్న ప్రజలు ఎలాంటి పైరవీలు చేయకుండా నిరభ్యంతరంగా తనను సంప్రదించ వచ్చునని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు అన్నారు. గురువారం హనుమకొండ రాంనగర్ లోని కొండా దంపతుల క్యాంప్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ప్రజల నుంచి విజ్ఞప్తులను వినతులను స్వీకరిస్తు ప్రజా సంక్షేమం శ్రేయస్సే పరమావధిగా ప్రజల సమస్యలను సావధానంగా వింటూ సంబంధిత శాఖల అధికారులతో అప్పటికప్పుడే ఫోన్ లో మాట్లాడి ప్రజల సమస్యలను పరిష్కరించారు. దీర్ఘకాలంగా వేచి చూస్తున్న తమ సమస్యలు పరిష్కారానికి నోచుకోవడంతో ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు మాట్లాడుతూ ప్రజలకు అన్నివేళలా కొండా దంపతులు అందుబాటులో ఉంటారని తెలిపారు. సమస్యలున్నా ప్రజలు ఎలాంటి పైరవీలు చేయకుండా నిరభ్యంతరంగా తనను సంప్రదించ వచ్చునని పేర్కొన్నారు. కార్యకర్తలకు నాయకులకు ఏ ఆపద వచ్చిన కంటికి రెప్పలా కాపాడు కుంటామని కొండా దంపతుల ఇంటి తలుపులు ఎల్లవేళలా తెరిచే ఉంటాయని ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు స్పష్టం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## జాతీయ లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి**

**ఎస్ వి.పి సూర్య చంద్రకళ**

**ప్రమాద బాధితులకు 63 లక్షలు అందజేత**

ములుగు, సూర్యప్రతినిధి సెప్టెంబర్ 19 (మేజర్ న్యూస్): జాతీయ లోక్ అదాలత్ బెంచీలను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్ వి పి సూర్య చంద్రకళ సూచించారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అదేశానుసారంగా జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ములుగు ఆధ్వర్యంలో ప్రి నేషనల్ లోక్ అదాలత్ నాలుగు బెంచీలు ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా గురువారం జిల్లా ప్రధాన న్యాయ మూర్తి, చైర్ పర్సన్ ములుగు ఎస్ వి పి సూర్య చంద్రకళ మూడు యాక్సిడెంట్ కేసులను పరిష్కరించారు. నష్ట పరిహారం కింద బాధితులకు 63,50,000 ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కమ్ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, ములుగు టి.కన్నయ్య లాల్, పి. రాజేందర్ మేనేజర్ న్యూ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ, ఇ రాజశేఖర్ రెడ్డి న్యూ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ స్టాండింగ్ కౌన్సిల్, పిటిషనర్స్ న్యాయవాదులు, ఎం. వెంకటేశ్వర్ రావు, ఎం. వినయ్ కుమార్, మేకల అశోక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్ వి పి సూర్య చంద్రకళ మాట్లాడుతు ప్రి నేషనల్ లోక్ అదాలత్ బెంచీలను ను కక్షి దారులు వినియోగించు కోవాలని కోరారు.



## హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మూలన పై అవగాహన కార్యక్రమం

**ఐసిటిసి కౌన్సిలర్ గాదె రమేష్**



మహాదేవపూర్ సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ సూర్య: హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మూలనకు తీసుకోవలసిన జాగ్రత్తలపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ సామాజిక ఆరోగ్య కేంద్రంలోని సమీకృత సలహా పరీక్ష కేంద్రం ఆధ్వర్యంలో ఐసిటిసి కౌన్సిలర్ గాదె రమేష్ అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. గురువారం కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఎడపల్లిలో ఆరోగ్య సిబ్బందితో కలిసి హెచ్ఐవి, ఎయిడ్స్ నివారణ కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించి, కరపత్రాలు పంపిణీ చేశారు. హెచ్ఐవి, ఎయిడ్స్ సోకకుండా ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఐసిటిసి కౌన్సిలర్ గాదె రమేష్ సూచించారు. అలాగే ఇంటింటి తిరిగి జ్వర సర్వే నిర్వహించారు. రక్త నమూనాలను సేకరించి, పరీక్షలు నిర్వహించారు. డ్రై డే ను కొనసాగించారు. ఎడపెల్లిలో నిర్వహించిన ఆరోగ్య శిబిరంలో గర్భిణీలకు, బాలింతలకు, ప్రజలకు మందు గుళికలను అందజేశారు. ఈ కార్యక్రమాలలో ఐ సి టి సి కౌన్సిలర్ గాదె రమేష్, హెల్త్ అసిస్టెంట్ అడప రాజా రమణయ్య, ఏఎన్ఎమ్ లు హేమలత, వెంకటమ్మ, ఆశ కార్యకర్తలు రుద్ర, మల్లీశ్వరి, హేమలతలు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**నివాళులర్పించిన కాంగ్రెస్ మండల**

**అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్**



చెన్నారావుపేట సెప్టెంబర్ 19 (సూర్య మేజర్ న్యూస్): మృతుడి కుటుంబాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ పరామర్శించారు. మండలంలోని అక్కల్ చెడ గ్రామ శివారులోని కట్టయ్యపల్లికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాదారపు పుల్లారెడ్డి మనుమడు రాదారపు రాహుల్ రెడ్డి అనారోగ్యంతో మరణించగా విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట మాజీ వైస్ ఎంపీపీ కంది క్రిష్ణారెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశేరు రాజేందర్, మాజీ సర్పంచ్ తూటి పావనిరమేష్, మంకు కర్నాకర్ రెడ్డి, ముత్యం భద్రయ్య, శ్రీనివాస్ రెడ్డి, మేకల నర్సయ్య, ఇస్లావత్ వీరు నాయక్, షేక్ ఖయాజ్, ఆకుల అశోక్, తేజావత్ శివ, లావుడ్య స్వామి, ఇస్లావత్ వీరు, కరెడ్ల రవి, తదితరులు ఉన్నారు.

# రీజినల్ సైన్స్ సెంటర్‌లో ఆధునిక వనరుల కల్పన

### అభివృద్ధి పనులను చేపట్టేందుకు

### ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్: రీజనల్ సైన్స్ సెంటర్ లో ఆధునిక సైన్స్ వనరుల కల్పనతో పాటు అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి అందజేయాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య లు సైన్స్ సెంటర్ అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండ హంటర్ రోడ్డు జూపార్కు సమీపంలోని రీజినల్ సైన్స్ సెంటర్ ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్



ప్రావీణ్య, ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. రీజినల్ సైన్స్ సెంటర్ లోని ఎస్సీ,ఎస్టీ సెల్ భవనంతో పాటు ఆడిటోరియం, ఇన్నోవేషన్ హబ్, ల్యాబ్, ప్రదర్శన యంత్రాలు, సైన్స్ పరికరాలకు సంబంధించిన భవనాలను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కలెక్టర్ ప్రావీణ్య లు పరిశీలించారు. సంబంధిత ల్యాబ్ లు, ప్రస్తుతం ఉన్న వనరులు, ఇంకా సైన్స్ సెంటర్ కు



కావాల్సిన ఆధునిక సైన్స్ వనరుల గురించి, కుడా ఆధ్వర్యంలో మరమ్మతు పనుల కోసం రూ. నాలుగు కోట్లతో రూపొందించిన ప్రతిపాదనలను ఎమ్మెల్యే, కలెక్టర్ కు రీజినల్ సైన్స్ సెంటర్ అధికారులు వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఏకైక రీజినల్ సైన్స్ సెంటర్ ఇది అని, సైన్స్ సెంటర్ లో భవనాల మరమ్మతు తోపాటు ఆధునిక సైన్స్ పరికరాలను అందుబాటులోకి తీసుక వచ్చేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఎస్సీ,ఎస్టీ సెల్ భవనం చుట్టూ ప్రహరీని నిర్మించాలన్నారు.



రీజనల్ సైన్స్ సెంటర్ భూమి ఆక్రమణలకు గురికాకుండా అధికారులు చర్యలు చేపట్టి హద్దులను పెట్టాలన్నారు. రీజనల్ సైన్స్ సెంటర్ లో అత్యవసర పనులు జనవరిలోగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. రీజనల్ సైన్స్ సెంటర్ లో ఆధునిక వనరులను సమకూర్చినట్లయితే మరింత ఎక్కువ మందికి సైన్స్ కు సంబంధించిన అనేక అంశాలతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర శాస్త్ర, సాంకేతిక మండలి మెంబర్ సెక్రెటరీ డాక్టర్ సుంకె రాజేంద్రప్రసాద్, ప్రాజెక్టు డైరెక్టర్ మారుపాక నగేష్, హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, ప్రాజెక్టు ఆఫీసర్లు డాక్టర్ రామకృష్ణ, సాంబశివరెడ్డి, రీజనల్ సైన్స్ సెంటర్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ ఈర్ల రాకేష్, ప్రాజెక్ట్ ఆఫీసర్ నితీష్ రెడ్డి, కుడా ఈఈ భీమ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లాలోని మినీ ట్యాంక్ బండ్ పరిశీలించిన కలెక్టర్



ములుగు, సూర్యప్రతినిధి సెప్టెంబర్ 19 (మేజర్ న్యూస్): జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ గురువారం పరిశీలించారు. బతుకమ్మ ఉత్సవాలు సమీపించడంతో ఇందుకు తగ్గట్టుగా ఏర్పాటు చేసేందుకు కలెక్టర్ గురువారం మినీ ట్యాంక్ బండ్ ను అధికారులతో కలిసి పరిశీలించారు. ట్యాంక్ బండ్ యొక్క విస్తీర్ణాన్ని ఎమ్మార్వో విజయభాస్కర్ ద్వారా తెలుసుకున్నారు. ట్యాంక్ బండు అక్రమకు గురి కాకుండా చూడాలని అన్నారు. బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొడానికి వచ్చే మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఈ సందర్భంగా అధికారులను కలెక్టర్ ఆదేశించారు.



## విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను మరింతగా పెంచాలి

### మధ్యాహ్నం భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### ధరణి, ప్రజాపాలన పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

స్టేషన్ ఘన్ పూర్ , సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్: విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను మరింతగా పెంచాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఉపాధ్యాయులకు సూచించారు. గురువారం చిల్పూర్ మండలంలోని రాజవరం గ్రామ పంచాయతీ పరిధిలో గల కేజీబీవీ పాఠశాల, వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా కేజీబీవీ విద్యార్థుల వసతి గృహంలోని మరుగుదొడ్లు, మూత్రశాలలు, వాష్ ఏరియా తదితర మౌలిక వసతులను తనిఖీ చేసి ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, శుద్ధమైన తాగునీరు అందించాలని, అలాగే వంటగదిని పరిశీలించి, కూరగాయలు, సరకుల నాణ్యతను, ఉడికిన అన్నాన్ని పర్యవేక్షించి, మధ్యాహ్న భోజనం లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. డర్మిటరీ బెడ్ ల తయారీ పనులను తనిఖీ చేశారు. వసతి గృహంలో శుభ్రత చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఔషద నిల్వలు సరిపడా అందుబాటులో ఉంచాలని మెడికల్ సిబ్బందికి సూచించారు. పాఠశాలలోని ఏడు, పదవ తరగతి విద్యార్థులతో మమేకమై మాట్లాడారు. ఏడవ తరగతి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరీక్షించి, వారికి లెక్కలను బోధించారు. బోర్డుపై వారితో లెక్కలు చేయించారు. పదవ తరగతి విద్యార్థులతో వచ్చే పది ఫలితాల్లో 10/10 జీపీఏ సాధించాలని, జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఛేదించే దిశగా విలువలతో కూడిన విద్యను అందించే విధంగా కృషి



చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం చిల్పూర్ మండలంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ధరణి, ప్రజావాణి, మీ-సేవా, తదితర పెండింగ్ దరఖాస్తుల వివరాలపై ఆరా తీశారు. వాటి పరిష్కారంలో వేగం పెంచాలని, త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రికార్డు రూంను తనిఖీ చేసి, అన్ని రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ఎంపిడిఓ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రజాపాలన పెండింగ్ దరఖాస్తులో, ఉపాధి హామీ పెండింగ్ పనుల వివరాల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే వాటిని యాప్ లో లబ్ధిదారుల వివరాలను సరైన విధంగా నమోదు చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ వెంకన్న, ఎంపిడిఓ శంకర్, తహసిల్దార్ సరస్వతి, ఇతర అధికారులు, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధులు నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలి

### గ్రామాల్లో శానిటేషన్, పరిశుభ్రత డ్రైడేను పక్కాగా పాటించాలి

### వసతి గృహాలు తనిఖీలు నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిది, సెప్టెంబర్19,మేజర్ న్యూస్(సూర్య): సీజనల్ వ్యాధులు నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సూచించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి జిల్లాలోని అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్స్ సంబంధిత అధికారులతో సీజనల్ వ్యాధులు, సానిటేషన్, వసతి గృహాల తనిఖీ, సామ్, మామ్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సీజనల్ వ్యాధులు,డెంగ్యూ, మలేరియా, తదితర వ్యాధులు రాకుండా క్షేత్రస్థాయిలో ఇంటింటి ఫీవర్ సర్వే నిర్వహించాలని, అవసరం అయిన చోట వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్స్, ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని



ఆదేశించారు, గ్రామాలు మున్సిపల్ లోపరిధిలో ప్రతిరోజు పక్కాగా షెడ్యూల్ ప్రకారం సానిటేషన్ నిర్వహించాలని, డ్రైడేలను పాటించాలన్నారు.డ్రైనేజీలలో ఆయిల్ బాల్స్ వేయాలని ఫాగింగ్ చేపించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేందుకు పంచాయతీరాజ్, మున్సిపల్ సిబ్బంది విధులు నిర్వహిస్తూ ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.జిల్లాలోని అన్ని వసతి గృహాలను ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్, వసతి గృహాల ఇన్చార్జులు, క్రమం తప్పకుండా విజిట్ చేసి విద్యార్థులకు అందిస్తున్న భోజనం తదితర సౌకర్యాలను తనిఖీ చేయాలన్నారు.జిల్లావ్యాప్తంగా సూపర్వైజరి సప్లమెంటరీ ఫీడింగ్ ప్రోగ్రాం, ద్వారా సామ్, మామ్ లలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, మహిళ శిశు సంక్షేమ శాఖ సిబ్బంది కలసి పోషక ఆహారం లోపం కలిగిన సామ్, నుండి మామ్ కు తీసుకురావడానికి సిబ్బంది క్షేత్రస్థాయిలో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్యశాఖ అన్ని విభాగాల సిబ్బంది క్షేత్రస్థాయిలో పనిచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) లెనిన్ వత్సల్ టోప్పో జిల్లా పరిషత్ సీఈఓ నర్మదా, డిపిఓ హరిప్రసాద్, వెల్ఫేర్ అధికారిని వరలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్, అన్ని విభాగాల సంక్షేమ హాస్టల్ల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి చేయూత



మరిపెడ,సెప్టెంబర్ 19,మేజర్ న్యూస్(సూర్య):నిరుపేద కుటుంబానికి చెందిన ముస్లిం అమ్మాయిల వివాహానికి మరిపెడ పట్టణంలోని హౌజింగ్ బోర్డు లో ఉన్న మస్జిద్ యే రహమానియా లో 50 వేలు విలువ చేసే పెండ్లి సామగ్రి ని కేకే ఇన్ఫ్రా,రియల్ ఎస్టేట్ అండ్ కెన్స్ట్రక్షన్ ఖలీల్,ఖాదర్ బ్రదర్స్, వసీం,మరియు ఫ్రూట్ అప్సర్ లు అందజేశారు.ఖమ్మం జిల్లా దమ్మాయిగూడెం గ్రామానికి చెందిన మహబుబ్బి,సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన నాసియా,లు నిరుపేద కుటుంబానికి చెందిన వారు. రెండు కుటుంబాలకు చెందిన ముస్లిం అమ్మాయిల వివాహం ఉన్నందున ఆ విషయాన్ని తెలుసుకున్న వారు రూ.50 వేలు విలువ చేసే ఇంటి సామగ్రి,ఫర్నిచర్, బీరువా,కులర్,డ్రెస్సింగ్ టేబుల్ లను అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తాజుద్దీన్, సర్వర్,యాకుబ్ పాషా,లతీఫ్,జహింగిర్ సాబ్, మోజాన్ సత్తార్,ఖాజా, ఆవేజ్,ఆఫ్రోజ్, సాలిక్,ఇద్దయ్య,ఫైర్ పాషా,రేగ్సీన్ మహబూబ్, గౌస్, పాల్గొన్నారు.

## మున్నూరుకాపు సంఘం వరంగల్ జిల్లా ఇంఛార్జ్ గా చందా గోపి



కేసముద్రం, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్ (సూర్య): మున్నూరు కాపు సంఘం వరంగల్ జిల్లా ఇంఛార్జ్ గా ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి చందా గోపిని నియమించి నట్లు తెలంగాణ రాష్ట్ర అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ సర్దార్ పుట్టం పురుషోత్తం రావు ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం హైదరాబాదులో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నివాసంలో రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కార్యవర్గంలో ఉన్న సభ్యులను 33 జిల్లాలకు బాధ్యులుగా నియమించారు. ఈ క్రమంలో వరంగల్ ఇంఛార్జ్ గా కేసముద్రం మండల కేంద్రానికి చెందిన చందా గోపిని నియమించారు.ఈ మేరకు మాజీ మంత్రి జోగు రామన్న, మాజీ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులు విఠల్, మీసాల చంద్రయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లా హరి శంకర్ ఉత్తర్వు కాపీని గోపికి అందజేశారు. నూతన ఇంఛార్జ్ గా నియామకమైన చందా గోపి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, ప్రభుత్వ చీఫ్ విప్ ఆది శ్రీనివాస్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కాగా వరంగల్ జిల్లా ఇంఛార్జ్ గా బాధ్యతలు చేపట్టిన చందా గోపిని మున్నూరుకాపు నాయకులు అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.



## చిదంబరంను కలిసిన న్యాయవాది నాగరాజు

గణపురం,సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ సూర్య:కేంద్ర మాజీ హోం, ఆర్థిక శాఖ మంత్రి, రాజ్యసభ సభ్యుడు కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరంను గణపురం మండల కేంద్రానికి చెందిన, న్యాయవాది నాగరాజు తన కుటుంబంతో కలిశారు. ఢిల్లీలో జరుగుతున్న ఇండియన్ పోలీస్ ఇన్ స్టిట్యూట్ (ఐపిఐ ) కాన్ఫరెన్స్ కు నాగరాజు హాజరయ్యారు. ఈ క్రమంలోనే రాజ్యసభ సభ్యుడు పి చిదంబరం ను ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సరదాగ కొద్దిసేపు జరిగిన సమావేశంలో వ్యక్తిగత జీవితం గురించి కుటుంబ పరిస్థితుల పై అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇటీవల వివాహం చేసుకున్న నాగరాజు తన తల్లి పద్మతో సతీమణి హరిత తో కలిసి వెళ్లారు. నాగరాజు హరిత దంపతులను ఆయన ఆశీర్వదించారు.

## వెంకటరమణకు చోటు దక్కడం హర్షనీయం

### బీరవెల్లి మహేష్



నెక్కొండ, సెప్టెంబర్ 19: ఐజెయు అనుబంధ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) జర్నలిస్ట్ హౌసింగ్, వెల్ఫేర్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ గా వల్లాల వెంకటరమణ నియమితులవడం హర్షణీయమని టి యు టి ఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు బీరవెల్లి మహేష్ నెక్కొండలో గురువారం విలేకరులతో మాట్లాడుతూ హన్మకొండ జిల్లా శాయంపేట మండలం కొప్పుల గ్రామానికి చెందిన వెంకటరమణ మూడు దశాబ్దాలకు పైగా జర్నలిజం వృత్తిలో కొనసాగుతున్నారన్నారు. జర్నలిస్టు సంఘంలో గతంలో ఉమ్మడి జిల్లా కార్యవర్గ సభ్యులుగా, సంయుక్త కార్యదర్శిగా, కోశాధికారిగా, నాలుగుసార్లు ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షునిగా పనిచేసారన్నారు. వివిధ పత్రికల్లో, మీడియాలో పనిచేసిన వెంకటరమణ ను రాష్ట్ర కన్వీనర్ గా నియమించడం పట్ల మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ, ప్రధాన కార్యదర్శి రాంనారాయణ, ఇతర యూనియన్ పెద్దలకు బీరవెల్లి మహేష్ కృతజ్ఞతలు తెలిపారు. అందరిని కలుపుకుని ముందుకు సాగే వెంకటరమణ అర్హులైన జర్నలిస్ట్ లకు అందరికి సముచిత న్యాయం చేస్తారని మహేష్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# సమ సమాజ స్థాపన కోసం మహిళలు ఉద్యమించాలి

### ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ

భూపాలపల్లి రూరల్ సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ సూర్య, ఆదిమ సమాజం నుంచి పెట్టుబడిదారీ సమాజం వరకు సామాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమైనదని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి, రాష్ట్ర సహాయ కార్యదర్శి నలిగంటి రత్నమాల అన్నారు .గురువారం ఐద్వా జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు శ్రామిక భవన్ భవన్ కారల్ మార్క్స్ కాలనీ లో నిర్వహించరు. ఈ శిక్షణా తరగతులకు భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు వంగాల లక్ష్మక్క అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఇందులో అనారోగ్యంతో మృతి చెందిన సిపిఎం జాతీయ కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి కి, ఐద్వా మహబూబ్నగర్ జిల్లా నిర్మాత సీనియర్ నాయకులు లక్ష్మమమ్మ మృతికి మౌనం పాటించి సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు అరుణ జ్యోతి, రాష్ట్ర సహాయ కార్యదర్శి రత్నమాలలు మాట్లాడుతూ నేడు అభివృద్ధి చెందిన సమాజంలో మహిళల పాత్ర ఉన్నతమైనదని అన్నారు. ఆదిమ సమాజంలో గుంపుకు తల్లిగా వ్యవహరిస్తూ సంపాదించిన ఆహారాన్ని అందరికీ సంబంధం తల్లి నేడు అంతాకలితో అలమటించాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఆకలి సూచిలో భారతదేశం 111 వ స్థానంలో ఉందన్నారు.



ప్రభుత్వ రికార్డుల ప్రకారం నూటికి 56 శాతం మంది మహిళలు రక్తహీనతకు గురి కావడం, పోషకాహారం అందక అనేక జబ్బుల పాలుఅవ్వడం జరుగుతుందన్నారు. ఇంట ,బయట ఉత్పాదక అనుత్పాదకరంగాలలో ను, డాక్టర్లుగా కలెక్టర్లుగా, ఇంజనీర్లుగా సైంటిస్టులుగా, అనేక రంగాలలో అభివృద్ధి సాధిస్తున్న ,మహిళలపై లైంగిక వేధింపులు నీచకృత్యం అవుతున్నాయి అన్నారు. ప్రధాని మోదీ బేటి బచావో బేటి పడావో అనే నినాదాలు చేస్తున్నప్పటికీ, కలకత్తాలో డ్యూటీ డాక్టర్ పై, అయోధ్య రామాలయంలో క్లీనింగ్ సెక్షన్ లో పనిచేస్తున్న డిగ్రీ విద్యార్థిని సామూహిక అత్యాచారాలపర్వం కొనసాగుతూనే ఉందన్నారు. వీటి అరికట్టడంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఫలమవుతున్నాయన్నారు. చట్టాలు ఎన్ని వున్నా ఉన్నవాళ్ల చుట్టాలు గానే మారుతున్న అన్నారు. భారతదేశంలో మహిళలను భారతమాతలుగా కొనియాడుతున్నామని చెప్పుకుంటున్న మణిపూర్ లో మహిళలను వివస్త్రులను చేసి వీధిలో నడిపించిన ప్రధాని నోరు తెరువని, దుర్మార్గమైన సంస్కృతి మనది అన్నారు. మరో ప్రక్క మహిళా 33% రిజర్వేషన్లను వాయిదాలు వేస్తూ బీజేపీ ప్రభుత్వం దాటవేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వానికి మహిళల పట్ల ఏమైనా చిత్తశుద్ధి ఉంటే మహిళా బిల్లును వెంటనే అమలు చేయాలన్నారు. లేనట్లయితే మహిళా పోరాటాలు తీవ్రతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రీతితోపాటు, మహిళా సంఘం నాయకులు ఉషారాణి, రజిత, సౌందర్య, గీత, పులి శ్రీదేవి, జ్ఞానేశ్వరి, వెంకటమ్మ, రాజీరమ్మ, దబ్బెడ సారక్క, కోమల, తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితాను పారదర్శకంగా రూపొందించాలి

**సెప్టెంబర్ 13 నుంచి 21వరకు అభ్యంతరాల స్వీకరణ**

**ఇంచార్జి ఎంపిడిఓ కమలాకర్**



గీసుగొండ సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య): గ్రామ పంచాయితీ ఎన్నికల ఓటర్ల జాబితాను పారదర్శకంగా రూపొందించుటకు అన్నీ చర్యలు తీసుకుంటున్నట్లు ఇంచార్జి ఎంపీడీఓ కమలాకర్ తెలిపారు.మండల పరిషత్ కార్యాలయంలో మండల పంచాయతీ అధికారి ఆడేపు ప్రభాకర్ తో కలసిగ్రామపంచాయతీల ఓటర్ల జాబితా, అభ్యంతరాల స్వీకరణ, తుది ఓటర్ల జాబితా రూపకల్పన పై మండలము లోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో గురువారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంచార్జి ఎంపీడీఓ మాట్లాడుతూ రాబోవు గ్రామ పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు పారదర్శకంగా ఓటరు జాబితా రూపొందిస్తామని అన్నారు.ఓటరు జాబితా తయారీకి రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 13న ముసాయిదా ప్రచురించడం జరిగిందని అన్నారు.జాబితాపై సెప్టెంబర్ 13 నుంచి 21వరకు అభ్యంతరాల స్వీకరణ ఉంటుందని, మండల స్థాయిలో రాజకీయ పార్టీల నుంచి సూచనలు, సలహాలు స్వీకరణ కోసం సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. సెప్టెంబర్ 28న వార్డుల వారీగా తుది జాబితా ప్రచురిఇస్తామన్నారు.కుటుంబ సభ్యులందరి ఓట్లు ఒకే పోలింగ్ కేంద్రం, వార్డులో ఉండే విధంగా చేపట్టిన (ఓటరు మెర్జింగ్) ప్రక్రియను తో పాటు మ్యాపింగ్ ప్రక్రియ ను నూరు శాతం పూర్తి చేయాలని పంచాయితి కార్యదర్శులను ఆదేశించారు. ఓటరు జాభితా రూపకల్పన, పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు, ఓటరు జాబితా తయారులో అబ్యంతరాలు, ఫీర్యాదులను సత్వరమే పరిష్కారం చూపాలని అన్నారు. మండలములో 21 గ్రామాల్లో 188 వార్డులు వున్నాయని,28331ఓటర్లు వున్నారని తెలిపారు.ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, పంచాయితి కార్యదర్శులు పాల్గొన్నారు.



# రుణం తీసుకున్న ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య**

జఫర్ గడ్, సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య):రుణం తీసుకున్న ప్రతి రైతుకు ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య డిమాండ్ చేశారు. ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని అన్నందుకు రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేయడం దారుణం అన్నారు. గురువారం జఫర్గడ్ పోలీసులు పలువురు నాయకులు అరెస్ట్ చేయడం జరిగింది. ఆయన మాట్లాడుతూ రుణమాఫీ అని అన్నందుకే అరెస్టు చేయడం దారుణం అన్నారు. అరెస్టులతో ప్రజా ఉద్యమా లను ఆపలేరన్నారు. ఇలా ప్రవర్తిస్తున్న ప్రభుత్వాలు ఎప్పుడో కాలగర్భంలో కలిసిపోయాయని గుర్తు చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా రుణం తీసుకున్న ప్రతి రైతుకు రుణమాఫీ వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వేల్పుల రవి, గోను జైపాల్, చిన్న మైపాల్, సంపతి ,కుమార్, రాజు, తదితరులు ఉన్నారు.

# పెండింగ్ డిఏలను విడుదల చేయాలి

**ఎంప్లాయిస్ అసోసియేషన్**

**జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్**



పరకాల రూరల్ సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్: 20 సెప్టెంబర్ రోజున జరుగబోయే రాష్ట్ర కేబినెట్ సమావేశంలో పెండింగ్ డిఏలను విడుదల చేయాలని ,317 జిఓను రద్దు చేయాలని సీపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని కొనసాగించాలని తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందు నవీన్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశం లోని కొన్ని రాష్ట్రాలలో ఓపిఎస్ విధానాన్ని కొనసాగి స్తున్నారని తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు, తెలంగాణ రాష్ట్రం సాధించడంలో ప్రభుత్వ ఉద్యోగులు కీలక పాత్ర పోషించారని తెలంగాణ రాష్ట్రంలో కూడా సీపీఎస్ రద్దు చేసి ఓపిఎస్ విధానాన్ని కొనసాగించాలని తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్ (టిఈఏ) హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందు నవీన్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు.

# సాధారణ ఎన్నికల ముసాయిదా ఓటర్ లిస్ట్ పై అవగాహన కార్యక్రమం

**పాల్గొన్న వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు**



వర్దన్నపేట సెప్టెంబర్19(మేజర్ న్యూస్ సూర్య); వర్దన్నపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయం లోని సమావేశం హల్ లో వర్దన్నపేట ప్రత్యేక అధికారి బి వెంకటేశ్వర్లు అధ్యక్షతన వర్ధన్నపేట మండలంలోని వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో గ్రామపంచాయతీ 2వ సాధారణ ఎన్నికల ముసాయిదా ఓటర్ లిస్ట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరమణ, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హిందీ భాష దినోత్సవ వేడుకలు




ఆత్మకూరు సెప్టెంబర్ 19,(సూర్య న్యూస్): ఆత్మకూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు నిర్మల కుమారి ఆధ్వర్యంలో హిందీ భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు బాల గీతాలు, చిత్రలేఖనం, కవితలు, పాటలు, వ్యాసరచన, ఉపన్యాసాల పైన పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ హిందీ భాష పై ప్రాముఖ్యత గురించి వివరించారు. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిహెచ్ సమత, వేమారెడ్డి, సోమయ్య, వసంత, సుజాత ,రజిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**మరిపెడ వైద్యాధికారి డాక్టర్ గుగులత రవి**

మరిపెడ,సెప్టెంబర్ 19,మేజర్ న్యూస్(సూర్య): సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మరిపెడ వైద్యాధికారి డాక్టర్ గుగులుత రవి అన్నారు గురువారం మరిపెడ గ్రామంలో జన వికాస సంస్థ,శ్రీసత్య లయన్స్ కంటి హస్పటల్స్ చారిట్రబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంబిబిఎస్ డాక్టర్ గుగులోతు రవికుమార్,శ్రీసత్య లయన్స్ కంటి హస్పటల్స్ చారిట్రబుల్ ట్రస్టు డాక్టర్ లయన్ రెడ్డి నాయక్ మరియు ప్రథం ఏడ్యుకేషన్ ఫౌండేషన్ వారి సహకారంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ గుగులోతు రవి మాట్లాడుతు సీజనల్ వ్యాధుల పట్లు అపుమత్తంగా ఉండాలని,సీజనల్ వ్యాధులతోని జ్వరాలు బారిన పడి ఎంతో మంది బాధపడుతున్న సమయంలో ఉచిత వైద్య శిబిరం పెట్టి బీపీ,షుగర్ కి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా లయన్ దారవత్ రెడ్డి నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు నిర్వహించుకోని,ప్రపంచాన్ని చూడాలనుకుంటే కంటితోనే సాధ్యమని,నయనం ప్రధానం అని పెద్దలు అందుకే చెప్పారు.మనము ఈ లోకానికి పరిచయం అయ్యేది కంటితోనే,కావున కంటిని జాగ్రత్తగా చూసుకోవాలి. మానవ శరీరానికి ఏ ఒక్క భాగం పనిచేసిన చెయ్యకపోయినా కంటి చూపువుంటే లోకాన్ని జయించవచ్చు.ఈ ప్రపంచం ఎలా ఉందో ప్రకృతిని ఆస్వాదించేది కంటి చూపు వలనే,కావున ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేపించి, పరీక్షకు తగ్గ మందులు వాడి, ఆరోగ్యంగా కలకాలం కంటిని పదిలంగా ఉంచుకోవాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో సుమారు 200 మందికి పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేయడం జరిగింది.ఉచిత వైద్య శిబిరంలో ఐ స్పెషలిస్ట్ డాక్టర్ లయన్ రెడ్డి నాయక్, మేనేజర్ దారవత్ బాలు నాయక్,పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ మోహన్ నాయక్, అంగోత్ అఖిల్ ఆప్తమాలాజిస్ట్,ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర క్లస్టర్ ఇంచార్జి శ్రీహరి సింగ్,సరిత శ్రీహరి సింగ్ ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ మానుకోట జిల్లా కోఆర్డినేటర్, ఏఎన్ఎం నాగమణి,సాయిశ్రీ, నర్సుచాయ్,సహ-కో. కోఆర్డినేటర్స్ జుజ్జూరి ఉపేంద్ర, డోనికిన ఉపేంద్ర, గుగులోతు నీలా,ఉప్పరి భారతమ్మ,రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐ ఆధ్వర్యంలో గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటు

**అభినందనలు తెలుపుతున్న ప్రజలు**

వెంకటాపూర్(రామప్ప) సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ సూర్య: మండలంలో ఎలాంటి అసాంఘిక సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా ములుగు జిల్లా ఎస్పీ శభరీష్ ఆదేశాల మేరకు వెంకటాపూర్ ఎస్ ఐ జక్కుల సతీష్ ఆధ్వర్యంలో పోలీసులు గురువారం మండలం లోని పాలంపేట, వెంకటాపూర్, వెళ్తుర్లపల్లి గ్రామాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ ఐ జక్కుల సతీష్ మాట్లాడారు. గ్రామాల్లో ఎలాంటి సంఘటనలు జరిగిన సీసీ కెమెరాల ఆధారంగా బాద్యులను గుర్తించడం సులభతరం అవుతుందని అన్నారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు కు ప్రతీ ఒక్కరూ సాకారం అందించాలని కోరారు. సీసీ కెమెరా ల ఏర్పాటు గ్రామాల్లోని వ్యాపారస్తులకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు.సీసీ కెమెరా ల ఏర్పాటు వల్ల రోడ్డు ప్రమాదాలకు కారకులను గుర్తించటం తో పాటు దోపిడీ, దొంగ తనాలకు పాల్పడుతున్న వారిని గుర్తించవచ్చని పేర్కొన్నారు. మండలం లోని అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు ప్రజలతో సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజల సాకారం తో త్వరలో అన్ని





గ్రామాల్లో సీసీ కెమెరా లు ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా ఎస్ ఐ జక్కుల సతీష్ తెలిపారు. మొదటిగా పాలంపేట, వెంకటాపూర్, వెళ్తుర్లపల్లి గ్రామాల్లో మొత్తం 15 సీసీ కెమెరా లు ఏర్పాటు చేసినట్టు ఎస్ ఐ వెల్లడించారు.



## చేతివృత్తిదారులను ప్రోత్సహించేందుకు పిఎం విశ్వకర్మ యోజన పథకం

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి రూరల్ సెప్టెంబ ర్ 19 మేజర్ న్యూస్ సూర్య:చే తివృత్తిదారులను ప్రోత్సహించేందు కు కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రవేశపెట్టినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. పీఎం విశ్వ కర్మ పథకంపై గురువారం ఐడిఓసి కార్యాలయపు కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలో పిఎం విశ్వకర్మ పథకం అమలుపై పరిశ్రమలు, పంచాయతి తదితర శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చేతి వృత్తులను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ పథకానికి జిల్లాలో 3172 మంది దరఖాస్తు చేసుకోగా 1179 మందిని శిక్షణ నిమిత్తం సిఫారసు చేయడం జరిగిందని అన్నారు. 340 మంది శిక్షణ పూర్తి చేసుకోగా 143 మంది రుణాలు పొందారని మిగిలినవి పురోగతిలో ఉన్నట్లు తెలిపారు. 18 రకాల చేతి వృత్తులు ప్రదానంగా కమ్మరి, వడ్రంగి, స్వర్ణకార, శిల్పి, కుండలు, దుస్తులు, చీపుర్ల తయారు, బార్బర్, చెప్పులు కుట్టేవారు, బొమ్మల తయారీ, చేపల వల, దండలు చేసే వారు, తాపీ పని లాంటి వృత్తులు చేసే వారిని ప్రోత్సహిస్తారు. లబ్ధి దారులను ఎంపిక చేసి వృత్తి నైపుణ్య శిక్షణనిస్తారు. . జిల్లాలో పీఎం విశ్వకర్మ పథకం శిక్షణా కేంద్రం ఏర్పాటుకు ప్రతి పాదనలు పంపాలని పరిశ్రమల శాఖ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా పరిశ్రమల అధికారి సి ద్ధార్థ రెడ్డి, డిపిఓ నారాయణ రావు, ఎంఎస్ఎంఈ అసిస్టెంట్ కమి షనర్ నవీన్ కుమార్, పలు శాఖల జిల్లా అధికారులు, పీఎం విశ్వకర్మ డొమైన్ ఎక్స్ పర్ట్ లు నిషిధర్ రెడ్డి , యుగందర్ పాల్గొన్నారు.

# ఒక కుటుంబం ఒకే వార్డులోకి వచ్చేలా చూసుకోవాలి

### డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి



కేసముద్రం సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం అమీనాపురం గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షులు సామ సుధాకర్ రెడ్డి అధ్యక్షతన గురువారం గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన ఓటర్ లిస్టులలో వార్డుల వారీగా విభజన జరిగిందని, ఒక కుటుంబం ఒకే వార్డు కింద వచ్చే విధంగా రాజకీయ పార్టీలు చూసుకోవాలని మండల అధికారులు చెప్పినట్లు మహేందర్ రెడ్డి తెలిపారు. ఓటర్ లీస్టులో ఎలాంటి అభ్యంతరాలు ఉన్న గ్రామ కార్యదర్శికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయాలని తెలిపారు. అదేవిధంగా ఇటీవల రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాల వల్ల అర్పనపల్లి, నారాయణ పురం, అమీనాపురం గ్రామాలలో ఇండ్లలోకి వరద నీరు చేరి నష్టపోయిన కుటుంబాలను స్థానిక శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ఆయా ప్రాంతాలను పర్యటించి, స్థానిక అధికారులను నష్టపోయిన ప్రతి కుటుంబానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రకటించిన ప్రకారం బాధిత కుటుంబానికి రూ.10 వేలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరినట్లు తెలిపారు.ఈ విషయంపై ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నా యక్ స్థానిక పరిస్థితులు తెలుసుకొని అధికారులకు బాధితులకు సహాయం చే యమని చెప్పడం జరిగిందని మహేందర్ రెడ్డి తెలిపారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగా కాకుండా, కాంగ్రెస్ ప్రభుత్వ ప్రకటించిన ప్రకారంగా మొత్తం 368 కుటుంబాలకు రూ.10 వేల చొప్పున వారి బ్యాంకు ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు.వరద బాధితులకు నష్టపరిహారం ఇచ్చినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి అంబటి మహేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, జన్ను కట్టయ్య, లిం గాల నేతాజీ, ఇనుముల కర్ణాకర్, మందుల కృష్ణమూర్తి, వేల్పుగొండ ఏలియా, కాసు సతీష్, కొనకటి మహేందర్, సామ శీను, కొడారి కిరణ్, సిం గిరెడ్డి కృష్ణ, లాకావత్ బాలు, తుమ్మనపల్లి వెంకట రామ నరసయ్య, పాల్గొన్నారు.

# రైతులను అక్రమ అరెస్టులు చేయడం సిగ్గుచేటు




### బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మాచర్ల గణేష్

స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్19,మేజర్ న్యూస్(సూర్య): రుణమాఫీ కానటువంటి రైతులు గురువారం తలపెట్టిన చలో ప్రగతి భవన్ లో వారిని ముందస్తు అరెస్టులు చేయడం సిగ్గు చేటని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మాచర్ల గణేష్ అన్నారు.జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని పోలీసు స్టేషన్ వద్ద రైతుల అరెస్టుకు వ్యతిరేకంగా గణేష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలు బోగస్ అని విమర్శించారు.రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని రైతులు ప్రగతిభవన్ ను ముట్టడి చేసి రుణమాఫీ గురించి తనను ప్రశ్నిస్తారనే భయంతో సీఎం రేవంత్ రెడ్డి వారిని ముందస్తు అక్రమ అరెస్టు చేయించాడని ఆరోపించారు. ఆనాడు చంద్రబాబురైతులను ఎడ్ల బండ్లతో తొక్కిస్తే ఆయన శిష్యుడైన రేవంత్ రెడ్డి రైతులను అరెస్టు చేసి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు.స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఏ ఒక్క రోజుకూడా రైతు రుణమాఫీ గురించి రైతులను అడిగి తెలుసుకోలేదన్నారు. ఇప్పటికైన ఎమ్మెల్యే స్పందించి నియోజకవర్గ రైతులకు పూర్తి స్థాయిలో ఎందుకు రుణమాఫీ చేయలేదో తెలుసుకుని మాఫీ కొరకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలంత కలిసి పెద్ద ఎత్తున ప్రగతి భవన్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ కుడా డైరెక్టర్ ఆకుల కుమార్,మాజీ సర్పంచ్ తాటికొండ సురేష్ కుమార్,మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ చల్లా చందర్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ పొన్నం రంజిత్ గౌడ్,మీది కొండ గ్రామ శాఖ అధ్యక్షుడు గొడుగు సంజీవ ముదిరాజ్, మండల నాయకులు కనకం గణేష్,ఒగ్గు రాజు,మాతంగి దేవయ్య,గుర్రం చిట్టిబాబు,గాదె రాజు,మేడ సలీమ్,యూత్ నాయకులు గుండె మల్లేశం, ఆకారపు అశోక్,రైతులు గట్ల మల్లారెడ్డి,ఎన్నకూస రాంనర్సయ్య, పొన్నం శ్రీనివాస్ గౌడ్, వంగపండ్ల సోమయ్య,పసునూరి మల్లారెడ్డి,కంసాని లక్ష్మారెడ్డి,వారాల ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో రాణిస్తే ఉజ్వాల భవిష్యత్తు

### మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఎదగాలి

### ఎంఈఓ కోడెపాక రఘుపతి



గణపురం సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ సూర్య: క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఎదగాలని ఎంఈఓ కోడెపాక రఘుపతి అన్నారు. గురువారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 14, 17. బాల బాలికలకు మండల స్థాయిలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడా పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎంఈవో కొడెపాక రఘుపతి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేసు. సతీష్ కుమార్, మండల క్రీడల కన్వీనర్, వ్యాయామ ఉపాధ్యాయురాలు కె. సరిత వివిధ ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ



సందర్భంగా ఎంఈ వో మాట్లాడుతూ.. క్రీడలు శారీరకంగా, మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయని అన్నారు. ఉన్నత స్థానం లో ఉన్న ప్రతి క్రీడాకారుడు తన ఆటలను పాఠశాల స్థాయి నుంచి ప్రారంభించి ఒలంపిక్స్ వరకు వెళ్ళడం జరిగిందన్నారు. మండలస్థాయి నుండి జిల్లా, రాష్ట్ర, జాతీయ, ఒలంపిక్ స్థాయికి వెళ్ళాలని సూచించారు. ప్రతి విభాగం నుండి జిల్లా స్థాయికి ఒక జట్టును ఎంపిక చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఎంపికైన క్రీడాకారులను అభినందించారు. ఈ పోటీల్లో 400 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలాల పై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి

**కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే రేవూరి**

**విద్యార్థులకు నాణ్యమైన విద్య తో పాటు పౌష్టిక ఆహారం అందించాలి**

**విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి**

గీసుగొండ సెప్టెంబర్19 మేజర్ న్యూస్ (సూర్య): గురువారం గీసుగొండ మండలం వంచనగిరి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురుకుల హాస్టల్ పరిసరాలను పరిశీలించారు. డైనింగ్ హాల్, వంటగది ,స్టోర్ రూమ్, డిజిటల్ క్లాస్ రూంలను పరిశీలించారు.తరగతి గదులు సందర్శించి, విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడి వారి మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు పాఠశాలలో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు కృషి చేయాలని, విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినిల ఆరోగ్యం,ఆహారం, చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని అందించాలని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ను



ఆదేశించారు. విద్యార్థినిలు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గురుకుల పాఠశాలకు అవసరమగు మౌలిక సదుపాయాల ఏర్పాటుకు తాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి అవసరమైన నిధులు తీసుకొని వచ్చి అభివృద్ధి చేస్తానని అన్నారు.పిల్లలకి నాణ్యమైన విద్య తో పాటు పౌష్టిక ఆహారం అందించే విషయంలో రాజీ పడవద్దని ప్రిన్సిపల్ ను ఆదేశించారు.గురుకుల పాఠశాలల



అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారని,పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తెలియజేయాలి అన్నారు.అనంతరం వంటగదిని పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాలు పెడుతున్నారా లేదా అని ఆరా తీశారు. ప్రభుత్వం నిర్దేశించిన పిల్లల ఆహార నియమాల పట్టిక (మెను) అందించాలని అన్నారు. పాఠశాల ఆవరణలో ప్లే గ్రౌండ్ నిర్మాణానికి తగు చర్యలు చేపట్టాలని, బాలికల రక్షణ కోసం ప్రహరీ గోడ చేపట్టాలని,పైప్ లైన్ లీకేజీ ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినిల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ఎస్ డి ఎఫ్ నిధుల ద్వారా



బెడ్స్ సౌకర్యం కల్పిస్తానని, పాఠశాలలో అన్ని వసతులు సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు.కళాశాల ప్రాంగణం,భోజన ప్రాంగణం మొత్తం పరిశుభ్రంగా ఉండేలా చూడాలని,తద్వారా విద్యార్థులను అనారోగ్య బారిన పడకుండా చూసుకోవాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. కూరగాయలు, పండ్లు, ఇతర వంట సామాగ్రి పై నాణ్యత తో కూడిన సరకులను ఉపయోగించాలని,నాణ్యత ప్రమాణాలు పాటించాలని అన్నారు.తయారీ తేది,నాణ్యత తప్పనిసరిగా చూసుకోవాలని,టెండర్లు ఏ వస్తువులను కోట్ చేశారో అట్టి వస్తువులు మాత్రమే తీసుకావాలని,నాణ్యత లేని వస్తువులను వినియోగించిద్దని సూచించారు.కార్యక్రమంలో తీసుకున్న తహసిల్దార్ రియాజుద్దీన్ ,సీఐ బాబులాల్ , స్పెషల్ ఆఫీసర్ హిమబిందు పాల్గొన్నారు.

---



### ఓటరు జాబితా సవరణ కోసం

## దరఖాస్తు చేసుకోవాలి

చిట్యాల సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్: గ్రామ పంచాయతీ వార్డుల ఓటరు జాబితా సవరణకు ఈ నెల 21 వరకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో రామకృష్ణ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ ఓటర్ లిస్ట్ సవరణ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతి నిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఈ నెల 21 వరకు గ్రామ పంచాయతీ ఓటర్ లిస్ట్ కు సంబంధించిన సవరణల కు గ్రామ పంచాయతీ కార్యదర్శి, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు గడ్డం కొమరయ్య, మారపల్లి మల్లేష్, దొడ్డే శంకర్, పిట్ట సురేష్ బాబు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

### వ్యవసాయ మార్కెట్ కమిటీలో కార్మిక సంఘంకు

# ఒక డైరెక్టర్ పోస్టు కేటాయించాలి

**ఏఐసిటియు జిల్లా అధ్యక్షులు కంచ వెంకన్న**

కేసముద్రం, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీలో కార్మిక సంఘం కు ఓ డైరెక్టర్ కేటాయించాలని ఏఐసిటియు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న అన్నారు.గురువారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏఐసిటియు కార్మిక సంఘం సమావేశం గుగులోతు రాజు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఐసిటియు జిల్లా అధ్యక్షులు కంచ వెంకన్న మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్ కమిటీలలో కార్మిక సంఘం నుండి ఒక డైరెక్టర్ పోస్టును కేటాయించాలని, ఈ విధానము మహారాష్ట్రలోని సాంగ్లీ మార్కెట్లో ఉన్నదని, అదేవిధంగా రాజస్థాన్ రాష్ట్రంలోని జోద్ పూర్ మార్కెట్లో కార్మికులకు అనేక సౌకర్యాలు కల్పిస్తున్నారని, అందువల్ల ఆయా రాష్ట్రాలలో అమలవుతున్న తీరు తెన్నులను పరిశీలించడానికి ఒక అధ్యయన కమిటీని ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.వీటి సాధన కొరకు పోరాటాలు చేపడతామని వెంకన్న తెలిపారు.ఈ కార్యక్రమంలో అందె



భాస్కర్, నెరడ వీరస్వామి, బిచ్చు నాయక్, ధారావత్ వీరన్న, సింగిరెడ్డి కర్ణాకర్, వెంకన్న, సాంబ తదితరులు పాల్గొన్నారు.

---

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**మరిపెడ వైద్యాధికారి డాక్టర్ గుగులత రవి**

మరిపెడ,సెప్టెంబర్ 19,మేజర్ న్యూస్(సూర్య):సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మరిపెడ వైద్యాధికారి డాక్టర్ గుగులుత రవి అన్నారు గురువారం మరిపెడ గ్రామంలో జన వికాస సంస్థ,శ్రీసత్య లయన్స్ కంటి హస్పటల్స్ చారిట్రబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంబీబీఎస్ డాక్టర్ గుగులోతు రవికుమార్,శ్రీసత్య లయన్స్ కంటి హస్పటల్స్ చారిట్రబుల్ ట్రస్టు డాక్టర్ లయన్ రెడ్డి నాయక్ మరియు ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వారి సహకారంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ గుగులోతు రవి మాట్లాడుతు సీజనల్ వ్యాధుల పట్లు అప్రమత్తంగా ఉండాలని,సీజనల్ వ్యాధులతోని జ్వరాలు బారిన పడి ఎంతో మంది బాధపడుతున్న సమయంలో ఉచిత వైద్య శిబిరం పెట్టి బీపీ,షుగర్ కి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా లయన్ దారావత్ రెడ్డి నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు నిర్వహించుకోని,ప్రపంచాన్ని చూడాలనుకుంటే కంటితోనే సాధ్యమని,నయనం ప్రధానం అని పెద్దలు అందుకే చెప్పారు.మనము ఈ లోకానికి పరిచయం అయ్యేది కంటితోనే,కావున కంటిని జాగ్రత్తగా చూసుకోవాలి. మానవ శరీరానికి ఏ ఒక్క భాగం పనిచేసిన చెయ్యకపోయినా కంటి చూపువుంటే లోకాన్ని జయించవచ్చు.ఈ ప్రపంచం ఎలా ఉందో ప్రకృతిని ఆస్వాదించేది కంటి చూపు వలనే,కావున ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేపించి, పరీక్షకు తగ్గ మందులు వాడి, ఆరోగ్యంగా కలకాలం కంటిని పదిలంగా ఉంచుకోవాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో సుమారు 200 మందికి పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేయడం జరిగింది.ఉచిత వైద్య శిబిరంలో ఐ స్పెషలిస్ట్ డాక్టర్ లయన్ రెడ్డి నాయక్, మేనేజర్ దారవత్ బాలు నాయక్,పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ మోహన్ నాయక్, అంగోత్ అఖిల్ ఆప్తమాలజిస్ట్,ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర క్లస్టర్ ఇంచార్జి శ్రీహరి సింగ్,సరిత శ్రీహరి సింగ్ ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ మానుకోట జిల్లా కోఆర్డినేటర్, ఏఎన్ఎం నాగమణి,సాయిశ్రీ, నర్సుచాయ్,సహ-కో. కోఆర్డినేటర్స్ జుజ్జూరి ఉపేంద్ర, డోనికెన ఉపేంద్ర,




గుగులోతు నీలా,ఉప్పరి భారతమ్మ,రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.